ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

బుధవారం 14, ఫిబ్రవరి 2024 16 పేజీలు





16వ పేజీలో...

## డిసిసిబి చైర్మన్ కూరాకులకు కోర్టులో చుక్కెదురు..!

-అవిశ్వాసం సరైనదేనని కోర్టు తీర్పు

-కొత్త అధ్యక్షుడి ఎన్నికకు మార్గం సుగుమం



**పినపాక నియోజకవర్గం, ప్రభాతవార్త, ఫిబ్రవరి 13 :** మణుగూరు రైల్వే యార్డు నుంచి చోరీకి గురైన సింగరేణి బొగ్గు లెక్కలు తేలడం లేదు. సింగరేణి బొగ్గును కాజేసిన దొంగలు అనే శీర్షికన మంగళవారం "వార్త" దినపత్రికలో ప్రచురితమైన ప్రత్యేక కథనంతో సింగరేణి యాజమాన్యంలో కదలిక మొదలైంది. ఇటుక బట్టీలకు అక్రమంగా రవాణా జరిగిన దొంగ బొగ్గుకు సంబంధించి "వార్త" దినపత్రికలో కథనం రావడంతో పలు కొత్త కోణాలు ఈ దొంగతనంలో వెలుగుచూస్తున్నాయి. బయటి వ్యక్తులే కాకుండా సింగరేణి సంస్థలో పని చేస్తున్న ఓ కీలక అధికారి కూడా ఈ దొంగతానికి ప్రత్యేక పాత్ర పోషించి తన వంతు సహాయ సహకారాలు దొంగల ముఠాకు అందించినట్లు తెలియవచ్చింది. ఏరియా వ్యాప్తంగా ఉత్పత్తి అయ్యే బొగ్గుకు సంబంధించి ప్రతి నెలా బొగ్గు నిల్వలు, రవాణా వ్యవస్థపై ప్రత్యేక నివేదిక విడుదల చేస్తున్న సింగరేణి సంస్థ బొగ్గు నిల్వలు కాపాడుకోవడంలో మాత్రం పూర్తిగా విఫలమైనట్టు మణుగూరులో జరిగిన బొగ్గు దొంగతనం స్పష్టం చేస్తుంది.

## సింగరేణి బొగ్గు దొంగతనంలో..

# కొత్త కోణం

2 లో..

ఆ రెండు శాఖల ఉద్యోగులదే కీలక పాత్ర

లెక్క తేలని దొంగ బొగ్గు నిల్వలు



డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఇంట

# విషాదం

భట్టి సోదరుడు మల్లు వెంకటేశ్వర్లు మృతి

**ఖమ్మం, ప్రభాతవార్త ప్రతినిధి**

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఇంట విషాదం చోటుచేసుకుంది. భట్టి విక్రమార్క సోదరుడు మల్లు వెంకటేశ్వర్లు(70) అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం ఉదయం హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఏఐజి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందారు. హోమియో ఎండీ చదివిన మల్లు వెంకటేశ్వర్లు ఆయుష్ శాఖలో ప్రొఫెసర్‌గా, అడిషనల్ డైరెక్టర్‌గా పనిచేసి ఉద్యోగ విరమణ పొందారు. అనంతరం వైరాలోని 1వ వార్డులో ఉన్న తన నివాసంలో హోమియో వైద్యశాలను నిర్వహిస్తున్నారు. అయితే గత మూడు నెలలుగా కాలేయ సంబంధిత వ్యాధితో ఆయన బాధప డుతున్నారు. దీంతో ఇటీవల ఆయనను కుటుంబ సభ్యులు హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఏఐజీ ఆస్పత్రిలో చేర్పిం చారు. అక్కడ చికిత్స పొందు తున్న వెంకటేశ్వర్లుకు మూడు రోజుల క్రితం గుండె పోటు వచ్చింది. దీంతో ఆయన ఆరోగ్య పరిస్థి తి మిరింత క్షీణించి మం గళవారం ఉదయం తుది శ్వాస విడిచారు. వెంకటేశ్వర్లు అంత్యక్రియలు ఆయన స్వగ్రామం ఖమ్మం జిల్లా వైరా మండలం స్నానాల లక్ష్మీపురంలో నిర్వహించ నున్నారు.

రూ.27 కోట్ల విలువ చేసే 11 టన్నుల గంజాయి

# దహనం

**కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 13 - ప్రభాతవార్త:** డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో 11,061 కేజీలు (11 టన్నుల) నిషేదిత గంజాయిని దహనం చేశారు. తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధికంగా ఒకే రోజు దశల వారీగా నిషేదిత గంజాయిని దహనం చేసిన ఘనతను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు దక్కించుకుంది. రూ.27 కోట్ల విలువ చేసే నిషేదిత గంజాయిని దహనం చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు వెల్లడించారు. జిల్లాలోని 17 పోలీస్ స్టేషన్లలో 142 కేసుల్లో వివిధ సందర్భాల్లో నింధితుల వద్ద నుంచి సీజ్ చేసిన ఈ గంజాయిని హేమచంద్రాపురం గ్రామం శివార్లలో నిర్మానుష్య అటవీ ప్రాంతంలో డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో దహనం చేయడం జరిగిందని అన్నారు.

16 లో..



## ఇల్లెందుకు... సీతారామ!

-అదనపు ఆయకట్టుపై రైతాంగం ఆశలు

-ఈ దిశగా ప్రయత్నాలు చేస్తున్న ఎమ్మెల్యే కోరం

-గత ప్రభుత్వ హయాంలో నోచుకోని డీపీఆర్

-కాంగ్రెస్ హయాంలో ఆయకట్టు నెరవేరుతుందని రైతుల ధీమా

2వ పేజీలో...



# సింగరేణి బొగ్గు దొంగతనంలో కొత్త కోణం

**(మొదటి పేజీ తరువాయి..)**

ఓ ఫారెస్టు అధికారి, ఓ సింగరేణి అధికారి ఇద్దరూ ఇటుక బట్టీల వ్యాపారులు కుమ్మక్కై సంస్థ పరిధిలో సంస్థ అద్దె చెల్లిస్తున్న రైల్వే యార్డు నుంచి 40 లారీల బొగ్గు పైసా కూడా ప్రభుత్వ ఖజానాకు చెల్లించకుండా దొంగతనంగా తోలుకోవడంపై సింగరేణి యాజమాన్యం స్పందించకపోవడం అత్యంత దారుణమైన అంశంగా సింగరేణి కార్మికులు, కార్మిక సంఘాలు పేర్కొంటున్నాయి. ప్రకృతికి ఎదురీదుతూ తమ ప్రాణాలు ఫణంగా పెట్టి శిలాజ ఇంధనంగా పిలువబడుతున్న నల్ల బంగారాన్ని కార్మికులు వెలికి తీస్తుంటూ వెలకట్టి అమ్ముకోవాల్సిన ఖనిజాన్ని అర్థరూపాయ కూడా చెల్లించకుండా ఎంచక్కా దొంగతనం చేసి ఇటుక బట్టీలకు తరలించడంపై కార్మిక సంఘాలు మండిపడుతున్నాయి. నిఘా వ్యవస్థలను నిద్రపుచ్చారా? మామూళ్ల మత్తులో ముంచి బొగ్గు దొంగతనం చేశారా ? అని కార్మికులు ప్రశ్నిస్తున్నారు. గ్రావెల్ తోలకాల పేరుతో రైల్వే యార్డులోకి లారీలు ప్రవేశించాయని ప్రత్యక్ష సాక్షులు పేర్కొంటుండగా ఒక్క లారీ లోడింగ్ జరుగుతున్నప్పుడు గమనించకపోవడంపై పలు అనుమానాలు తలెత్తుతున్నాయి. చోరికి గురైన ఒక్కో లారీ బొగ్గు ధర బహిరంగ మార్కెట్లో రూ.1.75 లక్షల విలువ ఉండగా ఇటుక బట్టీలకు కారు చౌకగా సంగం ధరకే అమ్మి దొంగలు లక్షలు కూడబెట్టుకుంటున్న సింగరేణి యాజమాన్యం చోద్యం చూస్తున్నట్లు వ్యవహారాన్ని పట్టించుకోకపోవడంపై సింగరేణి కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇన్నాళ్లపాటు స్థానికంగా ఉన్న అడవులన్ని కొల్లగొట్టి ఇటుక బట్టీలకు స్థానిక అడవులను బుగ్గి చేసిన ఇటుక వ్యాపారులకు ఏ అటవీ శాఖ కళ్లు మూసుకుని సహకరించిందో అదే వ్యవస్థలోని ఓ కీలక ఉద్యోగి ఇటుక బట్టీల వ్యాపారాన్ని మరింత ప్రోత్సహించేందుకు ధర తక్కువ, సెగ ఎక్కువ వచ్చే జీ-15 గ్రేడ్ సింగరేణి బొగ్గును దొంగతనం చేసి అమ్ముడంపై పటిష్ఠ విచారణ జరగాలని పలువురు కోరుతున్నారు.

# ఇల్లెందుకు సీతారామ!

**ఇల్లెందు, ప్రభాతవార్త:**

ఉమ్మడి రాష్ట్రంలో ఇందిరా, రాజీవ్ సాగర్‌ల ప్రాజెక్టు ప్రతిపాదనే సీతారామ. నాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఈ రెండు ప్రాజెక్టులకు బీజం వేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఈ రెండు ప్రాజెక్టులను అనుసంధానం చేస్తూ సీతారామ ప్రాజెక్టుగా రీడిజైన్ చేశారు. మొదట ఫేజ్-1, ఫెజ్-2గా డిజైన్ చేశారు. ఫేజ్-1లో రోళ్లపాడు రిజర్వాయర్‌తో పాటు ఇల్లెందు నియోజకవర్గం సశ్యశామలం అయ్యే విధంగా రూపకల్పన చేశారు. సర్వే ప్రారంభమయ్యాక ఫేజ్-1ను రద్దు చేశారు. దీంతో ఇల్లెందు ఆయకట్టు రైతుల ఆశల గల్లంతయ్యాయి. ఇప్పుడు అదనపు ఆయకట్టు వస్తుందని అంతా భావిస్తున్నారు. ఆ దిశగా కోరం కనకయ్య ముమ్మరం చేస్తున్నారు. ఈ నేపథ్యంపై 'ప్రభాతవార్త' ప్రత్యేక కథనం..

ఉమ్మడి ఖమ్మం జిల్లా పది నియోజకవర్గాలను సశ్యశామలం చేసే విధంగా సీతారామ ప్రాజెక్టును రూపకల్పన చేశారు. 2016 ఫిబ్రవరి 18న సీఎం కేసీఆర్ ఇల్లెందు నియోజకవర్గం టేకులపల్లి మండలం రోళ్లపాడు వద్ద శంకుస్థాపన చేశారు. 6.25లక్షల ఎకరాలు సాగుకు అనుకూలించే విధంగా ఈ ప్రాజెక్టును రూపొందించారు. రూ.13.057 కోట్లతో ఈ ప్రాజెక్టు ప్రారంభమైంది. ఇదిలా ఉంటే ఊహించని సర్వే పూర్తయ్యాక ఫేజ్-1 రద్దు చేశారు. కారణాలు మాత్రం అధికారులకు తెలియదు. దుమ్ముగూడెం వద్ద సీతమ్మ సాగర్ ప్రాజెక్టు రిజర్వాయర్‌ను ప్రభుత్వం శంకుస్థాపన చేసింది. ఇల్లెందు నియోజకవర్గం టేకులపల్లి మండలంలో 10టీఎంసీల రోళ్లపాడు రిజర్వాయర్‌తో పాటు ఇల్లెందు నియోజకవర్గం ఆయకట్టుకు అసలుకు మోసం వచ్చింది. అందుకు కారణం రద్దుకావడమే. టన్నెల్, పాల్వంచ వన్యప్రాణి విభాగం, ఫారెస్టు అనుమతులు సమస్యలతో ఫేజ్-1 రద్దైనట్లు తెలుస్తుంది. పునాదిరాయే ఇల్లెందు నియోజకవర్గంలో పడినప్పటికీ ఇల్లెందు నియోజకవర్గానికి సీతారామ లేకపోవడం రైతాంగం ఆందోళన వ్యక్తం చేస్తుంది. అప్పటి ఎమ్మెల్యే కోరం కనకయ్య హయాంలో పట్టుబట్టి మరీ సీతారామ ప్రాజెక్టును తీసుకొచ్చారు. ఆ తర్వాత వచ్చిన వారు ప్రాజెక్టు రూపకల్పనలో విఫలమయ్యారు. ఫలితంగా ఇల్లెందు మినహా మిగతా ఉమ్మడి తొమ్మిది నియోజకవర్గాలకు సీతారామ పరుగులు పెట్టనుంది. గత ప్రభుత్వం ఇల్లెందుకు అన్యాయం జరుగుతుందని అదనపు ఆయకట్టు సర్వే నిర్వహించింది. ఐనప్పటికీ అది డీపీఆర్ కాకపోవడం గమనార్హం.

**-అదనపు ఆయకట్టు కోసం ఎమ్మెల్యే తీవ్ర ప్రయత్నాలు**

అదనపు ఆయకట్టు కోసం ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తుంది. సీతారామ ప్రాజెక్టులో భాగంగా ఫేజ్-1 రద్దు కావడంతో, ఫేజ్-2 నుంచి ఇల్లెందుకు అదనపు ఆయకట్టు తీసుకొచ్చే విధంగా గతంలో సర్వే నిర్వహించారు. ఆ సర్వే డీపీఆర్‌ను ఆమోదించే విధంగా కోరం ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తుంది. ఈ క్రమంలో ఉమ్మడి జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులను కలిసి ఇరిగేషన్ మంత్రిని కలసి వివరించనున్నట్లు తెలుస్తుంది. అదనపు ఆయకట్టు వివరాలను పరిశీలిస్తే కారేపల్లి మండల చీమలపాడు వద్ద 150మీటర్ల ఎత్తులో పంప్‌హౌజ్ ద్వారా నీటిని లిఫ్ట్ చేయనున్నారు. అక్కడి నుంచి పైప్‌లైన్ ద్వారా 11కిలోమీటర్ల దూరంలో ఉన్న ఇల్లెందు మండలం లలితాపురం చెరువులో రెండ 216 మీటర్ల లిఫ్ట్ చేయనున్నారు. అక్కడి నుంచి నేరుగా పైప్‌లైన్ ద్వారా 9.5కిలోమీటర్ల దూరంలో ఉన్న రొంపేడు వద్ద 245మీటర్ల ఎత్తులో లిఫ్ట్ చేయనున్నారు. ఈ రెండు చోట్లనుంచి గ్రావిటీ ద్వారా ఎటువైపైనా నీటిని పంపించ వచ్చు. ఈ రెండు లిఫ్ట్‌లతో ఇల్లెందు నియోజకవర్గంలోని ఐదు మండలాలకు నీటిని గ్రావిటీ ద్వారా లిఫ్ట్ చేయవచ్చని నిర్ధారించారు. ఇల్లెందు మండలం లలితాపురం నుంచి 216ఎత్తు లిఫ్ట్ నుంచి టేకులపల్లి రోళ్లపాడు వరకు గ్రావిటీ తీసుకెళ్లే విధంగా సర్వే నిర్వహించారు. ఇక దిగువ విషయానికి వస్తే ఇల్లెందు మండలం లలితాపురం నుంచి వైరా నియోజకవర్గం కారేపల్లి మండలం, ఇల్లెందు నియోజకవర్గంలోని కామేపల్లి మండలం, ఖమ్మం నియోజకవర్గంలోని రఘునాథపాలెంకు గ్రావిటీ ద్వారా నీటిని తీసుకెళ్లే విధంగా రూపకల్పన చేశారు. రొంపేడు వద్ద 245ఎత్తు లిఫ్ట్ నుంచి ఇల్లెందు మండలం నుంచి గ్రావిటీ ద్వారా మశివాగు నుంచి బయ్యారం మండలం, గార్ల మండలంలను కలుపుతూ ముందుకు సాగుతుంది. .మరికొంత గార్ల మండలం ఆయకట్టుకు ఇల్లెందు మండలం లలితాపురం నుంచి దిగువకు వచ్చే విధంగా రూపకల్పన చేశారు. ఎట్టి పరిస్థితులో అదనపు ఆయకట్టును ఇల్లెందుకు తీసుకొచ్చే విధంగా తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. అనుకున్నది సాధ్యమైతే ఏజెన్సీ రైతాంగానికి హద్దులుండవనే చెప్పొచ్చు.

# ప్రతి ఒక్కరూ ఈ నెల 29గడువులోపు ఈ కెవైసీ చేసుకోవాలి

**...వివిధ మండలాల ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రచార ఆటోలను ప్రారంభించిన...తహసీల్దార్**

**దేవరకొండ,13ఫిబ్రవరి,ప్రభాతవార్త:**

రేషన్ కార్డులో పేరు ఉన్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఈ నెల 29 గడువులోపు ఈ కెవైసి చేయించుకోవాలని దేవరకొండ తహసీల్దార్ సంతోష్ కిరణ్ పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న రేషన్ కార్డుల వెరిఫికేషన్‌లో భాగంగా మంగళవారం పట్టణంలోని మార్కెట్ యార్డులో గల సివిల్ సప్లై ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద ప్రజలకు అవగాహన కల్పించడానికి ఏర్పాటు చేసిన ప్రచార ఆటోలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. దేవరకొండ, డిండి, చందంపేట, నేరేడుగొమ్ము, కొండమల్లేపల్లి మండలాలకు సంబందించిన ఆహార భద్రత వినియోగదారులు పట్టణం ,గ్రామాలలో కాకుండా ఇతర ప్రాంతాలలో నివాసంఉంటున్న రేషన్ కార్డు లబ్దిదారులు తమ సమీప రేషన్ దుకాణానికి వెళ్లి డీలర్ల వద్ద ఈ పాస్ యంత్రం ద్వారా తమ కెవైసీని అప్డేట్ చేయించాల్సి ఉంటుందని సూచించారు. రేషన్ కార్డులో ఎంతమంది ఉంటే అంతమంది వేలిముద్ర నమోదు చేసుకోవాలని కోరారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తహసీల్దార్ వివరించారు. ఈ కార్యక్రమంలో డిటిసిఎస్ హనుమంతు శ్రీనివాస్‌గౌడ్, డీలర్ల సంఘం డివిజన్ అధ్యక్షుడు కోర్ర శంకర్ నాయక్, దేవరకొండ మండల కార్యదర్శి చిలువేరు శ్రీనివాసులు, వివిధ గ్రామాల డీలర్లు పాల్గొన్నారు.



# అక్రమ టేకు కలప పట్టివేత

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

అటవీ శాఖ టాస్క్‌ఫోర్స్ రేంజర్ ప్రసాద్, దుమ్ముగూడెం అటవీ రేంజ్ అధికారి కనకమ్మ ఆధ్వర్యంలో దుమ్ముగూడెం మండలంలోని పెద్దబండిరేవు గ్రామ సమీపంలో అక్రమంగా దాచి ఉంచిన టేకు కలపను స్వాధీన పరుచుకున్నారు. ఈ దాడిలో సుమారు 5 టేకు దిమ్మలను స్వాధీన పరుచుకుని దుమ్ముగూడెం అటవీ రేంజ్ కార్యాలయానికి తరలించారు. పట్టుకున్న టేకు విలువ రూ.50వేలు ఉంటుందని అంచనా వేశారు. ఈ దాడుల్లో దుమ్ముగూడెం అటవీ రేంజ్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కరెంటు స్థంబాన్ని ఢీ కొట్టిన టిప్పర్

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని నడికుడి క్రాస్ రోడ్డు సమీపంలో భద్రాచలం – చర్ల ప్రధాన రహదారి పక్కనే కరెంటు స్థంబాన్ని టిప్పర్ ఢీ కొట్టిన సంఘటన మంగళవారం జరిగింది. చర్ల నుండి భద్రాచలం వైపు వస్తున్న టిప్పర్ నడికుడి క్రాస్‌రోడ్డు సమీపంలో అదుపు తప్పి మట్టి కొట్టి స్థంబాన్ని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో డ్రైవర్‌కు స్వల్పగాయాలు అయ్యాయి. విషయం తెలుసుకున్న విద్యుత్ శాఖ సిబ్బంది హుటాహుటిన విద్యుత్ సరఫరాను నిలిపి వేసి మరమ్మత్తులు చేపట్టి విద్యుత్‌ను పునఃరుద్ధరించారు. ఈ టిప్పర్ ప్రమాదంలో ఎటువంటి ప్రాణనష్టం వాటిల్లలేదు.

# బంద్‌ను జయప్రదం చేయండి

**నడిగూడెం, ప్రభాతవార్త :**

కేంద్రంలో బీజేపీ కార్పొరేట్ మతతత్వ విధానాలను అవలంబిస్తున్నందున వ్యతిరేకిస్తూ ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మె, బంద్‌ను జయప్రదం చేయాలని సీఐటీయూ మండల అధ్యక్షుడు మల్లెల వెంకన్న కోరారు. మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. పోస్టర్లను కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. కేంద్ర ప్రభుత్వం కార్మిక, రైతాంగ ప్రజా వ్యతిరేక విధా నాలను అవలంబిస్తుందని, మతతత్వాన్ని ప్రేరేపిస్తుందని విమర్శించారు. భారత్‌బంద్‌లో రైతులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్మికులు కనీస చట్టాలు అమలు జరగక ఇబ్బందులకు గురవు తున్నారని అన్నారు. ఆందోళనలతో కేంద్ర ప్రభుత్వం కళ్ళు తెరిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# సాగర్ నీటితో చెరువులు నింపాలి

**నడిగూడెం, ప్రభాతవార్త :**

వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో భూగర్భ నీటిమట్టం అడుగంటు తున్నందున సాగర్ నీటితో చెరువులు నింపి వేసవిలో సాగునీటి సమస్య లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికే గ్రామాలలో భూగర్భ నీటిమట్టం తగ్గుతుంది. బావులు, బోర్లలో రోజు రోజుకు నీటిమట్టం తగ్గ తుండడంతో వేసవిలో మరింత తాగునీటి సమస్య ఏర్పడనుంది. ఈ క్రమంలో సాగర్ నీటితో చెరువులు నింపితే తప్ప వేసవిలో ప్రజలు తాగునీటి సమస్య నుండి గట్టెక్కనున్నారు. ఇప్పటికే అధికారులకు, ప్రభుత్వానికి సాగర్ నీటితో చెరువులు నింపాలని, సీపీయం, రైతు సంఘం నాయకులు విన్నవించారు. ప్రభుత్వం నేటికి స్పష్టత ఇవ్వకపోవడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ వేసవిలో తీవ్రంగా నీటి సమస్య ఉంటే పరిస్థితులు కనిపిస్తున్నాయి. వెంటనే సాగర్ నీటితో చెరువులు నింపి గ్రామాల్లో త్రాగునీటి సమస్య నివారణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ట్రాఫిక్ నిబంధనలను పాటించాలి

**కోదాడ రూరల్, ప్రభాతవార్త :**



వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని ట్రైనీ ఐపీఎస్ రమేష్‌మేన పేర్కొన్నారు. శిక్షణలో భాగంగా సూర్యాపేట జిల్లాలో వారం రోజుల పాటు వాహనాల తనిఖీ నిర్వహించాల్సిన కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక రంగా థియేటర్ చౌరస్తాలో వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. వాహనదారులకు సంబంధించి అన్ని ధృవపత్రాలను, డ్రైవింగ్ లైసెన్స్‌లను తదితర నిబంధనలను పాటించాలన్నారు. ఈ తనిఖీలలో పట్టణ సీఐ ట్రాఫిక్ ఎస్సై మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో భట్టి సోదరుడు వెంకటేశ్వరరావు మృతి

వైరా, ఫిబ్రవరి13,(ప్రభాతవార్త): రాష్ట్ర డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క ఇంట విషాదం నెలకొంది. భట్టివిక్రమార్క సోదరుడు మల్లు వెంకటేశ్వరరావు(70) గత మూడు నెలలుగా కాలేయ వ్యాధితో అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం ఉదయం హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఏఐజి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. హోమియో ఎండి చదివిన ఆయుష్ శాఖలో ప్రొఫెసర్‌గా అడిషనల్ డైరెక్టర్‌గా పనిచేసి పదవీవిరమణ పొందారు. అనంతరం వైరాలోని 1వ వార్డులో తన నివాసంలో హోమియో వైద్యశాల నిర్వహిస్తున్నారు. అయితే గత మూడు నెలలుగా కాలేయ సంబంధిత వ్యాధితో ఆయన బాధపడుతున్నారు. దీంతో ఇటీవల కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలోని ఏఐజి ఆసుపత్రిలో మల్లు వెంకటేశ్వరరావు చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతున్న ఆయనకు గుండెపోటు వచ్చింది. దీంతో ఆరోగ్యం క్షీణించి మంగళవారం ఉదయం ఆయన మృతి చెందారు. వైరాలోని తన నివాసంలో ఉంచి అనంతరం స్వగ్రామమైన స్నానాల లక్ష్మీపురంలో అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు. స్నానాల లక్ష్మీపురం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. డాక్టర్ మల్లు వెంకటేశ్వరరావు మృతి పట్ల మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, బొర్రా రాజశేఖర్, మల్లు నందిని 1వ వార్డు కౌన్సిలర్ డేడికుమారి, మరికంటి శివ, వైరా మిత్ర మండలి సభ్యులు నూతి వెంకటస్వామి,




డివిఎస్.నారాయణ, షేక్ సోందుసాహెబ్, దాసరాజు కుటుంబరావు, కట్టా కృష్ణార్జునరావు, ఊరుకొండ వెంకటేశ్వరరావు, ఏదునూతల బుచ్చిరామారావు, నూకల ప్రసాదరావు, కౌన్సిలర్ వనమా విశ్వేశ్వరరావు, నంబూరు మధుసూదనరావు, డాక్టర్ కాపా మురళీకృష్ణ, డాక్టర్ కోటయ్య, మిట్టపల్లి నాగి, కొమిరెశెట్టి కృష్ణ, నంబూరి కనకదుర్గ, నంబూరి శ్రీనివాసరావు, నంబూరి వెంకటేశ్వరరావు, బొంతు రాంబాబు, యామాల గోపాలరావు, పారుపల్లి కృష్ణారావు, శీలం వెంకటనర్సి రెడ్డి, పోదిలి హరినాథ్, యర్లపల్లి వీరయ్యచౌదరి, ఏదునూరు సీతారాములు, నూతి సత్యనారాయణ ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

## వెంకటేశ్వర్లుకు ఘన నివాళులు అర్పించిన భట్టివిక్రమార్క

వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామానికి డిప్యూటీ సిఎం మల్లు భట్టీవిక్రమార్క దంపతులు, ఢిల్లీ అధికార ప్రతినిధి డాక్టర్ మల్లు రవి చేరుకున్నారు. తన సోదరుడు డాక్టర్ మల్లు వెంకటేశ్వర్లు అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన మృతదేహాన్ని వైరాకు తరలించారు. వైరాలో తన సోదరుడు డాక్టర్ మల్లు వెంకటేశ్వర్లు పార్థివదేహానికి డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క దంపతులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అన్న పార్థివదేహం వదవద డిప్యూటీ సిఎం మల్లు భట్టి దంపతులు కంటతడి పెట్టారు. డాక్టర్ మల్లు వెంకటేశ్వర్లు పార్థివదేహానికి సోదరుడు తెలంగాణ రాష్ట్ర ఢిల్లీ అధికార ప్రతినిధి మల్లు రవి, పలువురు పార్టీ నేతలు అధికారులు నివాళులు అర్పించారు. ఈ రోజు ఉదయం 9గంటలకు స్వగ్రామం స్నానాల లక్ష్మీపురం గ్రామంలో డాక్టర్ మల్లుకు అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబీకులు తెలిపారు. డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క రాక సందర్భంగా వైరా ఏసిపి రెహమాన్ ఆధ్వర్యంలో వైరా స్నానాల లక్ష్మీపురం గ్రామంలో గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# నేరాలు-దారుణాలు

## మాజీ వైస్ ఎంపిపి హఠాన్మరణం

దమ్మపేట రూరల్,ఫిబ్రవరి 13 (ప్రభాతవార్త : మండల బిసి సంఘం నాయకులు,మాజీ వైస్ ఎంపిపి జోనెబోయిన రాంబాబు (52)మంగళవారం గుండెపోటుతో ఆకస్మిక మరణం పొందారు. ముష్టిబండలోని తన వ్యవసాయ క్షేత్రంలో పనులు చేయుచుండగా ఆకస్మికంగా వచ్చిన ఛాతినొప్పితో ఒక్కసారిగా కుప్పకూలినట్లు స్థానికులు తెలిపారు. మాజీ వైస్ ఎంపిపిగా మంచి పేరొందిన రాంబాబు బిఆర్ఎస్ పార్టీలో కీలకంగా పాల్గొన్నారు. యాదవసంఘంలో కీర్తిప్రతిష్టలు పొంది పలువురి మన్ననలు పొందారు. ఇటీవల జరిగిన యాదవసంఘం క్యాలెండర్ ఆవిష్కరణలో పలువురి కులసంఘం నాయకుల తో హడావిడి చేసిన ఆయన మరణం తీరని లోటని మండల యాదవసంఘం అధ్యక్ష కార్యదర్శులు జోనెబోయిన శ్రీనివాసరావు, నూనె శ్రీనివాసరావులు సంతాపం వెలిబుచ్చారు. రాంబాబు మరణవార్త వినగానే స్థానిక బిఆర్ఎస్ నాయకులు జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, వైస్ఎంపిపి దారా మల్లికార్జునరావు, అబ్దుల్ జిన్నా, దొడ్డారమేష్, సిపిఐ పార్టీ జిల్లా నాయకులు యార్లగడ్డ భాస్కరరావు, కాంగ్రెస్ నాయకులు యరగొర్ల రాధాకృష్ణ, చామర్తి గోపిశాస్త్రి, కెవి సత్యనారాయణ, చిన్నశెట్టి యుగంధర్, పగడాల రాంబాబు, తదితరులు సంతాపం వెలిబుచ్చారు.



## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత



కల్లూరు, ఫిబ్రవరి 13, (ప్రభాతవార్త

మండల పరిధిలోని చిన్నకోరుకొండి గ్రామం వద్ద అక్రమంగా వాహనంలో తరలిస్తున్న 45 క్వింటాళ్ళ రేషన్ బియ్యాన్ని కీలక సమాచారం మేరకు కల్లూరు ఎస్సై తన సిబ్బందితో కలిసి పట్టుకున్నట్లు తెలిపారు. వాహన డ్రైవర్ కె. వెంకటేశ్వర్లు, చిన్నకోరుకొండి గ్రామానికి చెందిన కూరాకుల నరసింహారావుతో పాటు మరో వ్యక్తి పరారీలో ఉన్నట్లు తెలిపారు. వీరందరిపై క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది శ్రీనివాసరావు, సుందర్‌రావు, ప్రసాద్‌లను ఎస్సై అభినందించారు.

## 16న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక బంద్‌కి డివైఎఫ్ఐ సంపూర్ణ మద్దతు



వైరా, ఫిబ్రవరి13,(ప్రభాతవార్త): యువతకు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇవ్వని మోదీని, బిజెపిని వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో ఓడించాలని, 16న జరిగే దేశవ్యాపిత సార్వత్రిక, గ్రామీణ బంద్‌కి డివైఎఫ్ఐ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల రమేష్ పిలుపునిచ్చారు. స్థానిక బోడేపూడి భవన్‌లో డివైఎఫ్ఐ వైరా పట్టణ, రూరల్ సమావేశం పట్టణ అధ్యక్షులు చిత్తారు మురళి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశంలో మోడీ, బిజెపి పాలనలో నిరుద్యోగ తీవ్రత విపరీతంగా పెరిగిపోయిందని, అధికారంలోకి వచ్చాక ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి ఇవ్వకుండా యువతను మోసం చేశారని ఆయన అన్నారు. ఉద్యోగాలు ఇవ్వని మోడీని, బిజెపిని వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ నెల16న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక, గ్రామీణ బంద్‌కి డివైఎఫ్ఐ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని, జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి షేక్ నాగుల్‌పాషా, జిల్లా నాయకులు కనపర్తి గిరి, నాగిరెడ్డి, సుజాత, నర్సింహారావు, కార్తిక్, నరేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

### కొణిజర్ల ఎంపిడివోగా బాధ్యతలు స్వీకరించిన రోజారాణి

కొణిజర్ల, ఫిబ్రవరి13,(ప్రభాతవార్త): రానున్న పార్లమెంటు ఎన్నికల నేపధ్యంలో జరుగుతున్నటువంటి బదిలీల్లో భాగంగా కొణిజర్ల మండల ఎంపిడివోగా మహబూబాబాద్ నుండి బదిలీపై వచ్చిన ఏ రోజారాణి కొణిజర్ల ఎంపిడివోగా మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన మహాలక్ష్మి భద్రాద్రి కొత్తగూడెంకు బదిలీపై వెళ్లారు. బాధ్యతలు స్వీకరించిన రోజారాణిని పలువురు ఉద్యోగులు స్వాగతించి శుభాకాంక్షలు తెలియజేశారు.



## సత్తుపల్లి ఎండివోగా నాగేశ్వరరావు

సత్తుపల్లి,ఫిబ్రవరి 13, (ప్రభాతవార్త):



సత్తుపల్లి మండల పరిషత్ అధికారిగా ఆర్. చిన్న నాగేశ్వరరావు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా విధులు నిర్వహించిన బి. జయరామ్‌ను సిద్దిపేట బదిలీ అయ్యారు. సత్తుపల్లి ఎ ంపిడివోగా 6 నెలలు విధులు నిర్వహించారు. త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా సాధారణ బదిలీల్లో భాగంగా ఈయనను సిద్దిపేట బదిలీ అయ్యారు. దమ్మపేట ఎంపిడివోగా విధులు నిర్వహిస్తున్న ఆర్. నాగేశ్వరరావును సత్తుపల్లి ఎండివోగా ఉన్నతాధికారులు నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు ఆయన ఎండివోగా బాధ్యతలు చేపట్టారు.

### జయరామ్‌కు వీడ్కోలు పలికిన సిబ్బంది :



సత్తుపల్లి ఎండివోగా ఆరు నెలలు విధులు నిర్వహించి మంగళవారం రిలీవ్ అయిన జయరామ్‌ను ఎంపిపి దొడ్డా హైమావతి ఆధ్వర్యంలో మండల పరిషత్ సిబ్బంది మరియు పంచాయతీ కార్యదర్శులు కార్యాలయంలో వీడ్కోలు సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎండివో ఆరు నెల ఏసిన సేవలను కొనియాడుతూ ఎంపిపి దొడ్డా హైమావతి, పంచాయతీ కార్యదర్శులు శాలువాలతో ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఎ ఒపివో టి. కృష్ణ, ఈజిఎస్ ఏపివో బాబురావు, పిఆర్‌జెఇ వెంకటేశ్వరరావు, కార్యాలయ సిబ్బందితో పాటు పంచాయతీ కార్యదర్శులు రవి, చైతన్య, నిరోష, రమ్యకృష్ణ, ప్రసాద్, వాసు తదితర పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## నల్గొండ తరలిన బిఆర్ఎస్ శ్రేణులు



వైరా, ఫిబ్రవరి13,(ప్రభాతవార్త): నల్గొండలో జరిగిన భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు చేపట్టిన బహిరంగ సభకు వైరా నుండి నియోజకవర్గ ఇంచార్జి మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ శ్రేణులు నల్గొండ తరలివెళ్లారు. ప్రతి గ్రామంలో బిఆర్ఎస్ శ్రేణులు ఉత్సాహంగా జై కెసిఆర్ జై బిఆర్ఎస్ అంటూ నినాదాలు చేస్తూ నల్గొండ అంటూ నినాదాలు చేస్తూ వెళ్లారు.




## ఆశ్రమ పాఠశాలను సందర్శించిన మానిటరింగ్ టీం

**-10వ తరగతి విద్యార్థులకు సూచనలు, సలహాలు**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల రామచంద్రునిపేటలో 10వ తరగతి విద్యార్థులకు మానిటరింగ్ టీం తగు సూచనలు, సలహాలను అందించారు. మానిటరింగ్ టీం లీడర్ హెచ్ఎం మోతీరు, పలువురు సభ్యులు రామచంద్రునిపేట బాలికల ఆశ్రమ పాఠశాలను మంగళవారం సందర్శించి 10వ తరగతి విద్యార్థుల నోట్ పుస్తకాలు, మార్కులను పరిశీలించారు. సబ్జెక్టుల వారీగా పరిశీలించి విద్యార్థుల యొక్క ప్రగతిని పరిశీలించారు. 10వ తరగతి విద్యార్థులు పరీక్షలకు సిద్ధం అయ్యే విషయంలో తగు సూచనలు, సలహాలను అందించారు. పరీక్షలంటే భయపడకూడదని సబ్జెక్టుల వారీగా చదువుకుని పరీక్షలకు సన్నద్ధం కావాలని వారు విద్యార్థినిలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామచంద్రునిపేట, పాఠశాల హెచ్.ఎం డీ.వీరమ్మ, మానిటరింగ్ టీం సభ్యులు ప్రేమ్‌కుమార్, ఆంజనేయులు, బీ.నాగేశ్వరరావు, కే.సత్యనారాయణ, పీ.ఎం ప్రసాద్, ఏ.వీరన్న, కే.పొట్టయ్యలతో పాటు పాఠశాల సిబ్బంది జీ.హనుమంతు, శాంతి, లత, సైదులు పార్వతి, తదితరులు పాల్గొన్నారు.

## ఘరానా దొంగ అరెస్టు

**-వివరాలు వెల్లడించిన పోలీసులు**

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:*



మంగళవారం పట్టణంలో చోరీలకు పాల్పడి మోటార్ సైకిళ్ళు, వెండి నగల దొంగను అరెస్టు చేయడం జరిగిందని భద్రాచలం పోలీసులు తెలిపారు. భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు భద్రాచలం ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా భద్రాచలం పట్టణానికి చెందిన షేక్ ధారుక్ బాబా అలియాస్ చోటు పోలీసులను చూసి పారిపోవుటకు ప్రయత్నిస్తుండగా అనుమానంవచ్చి అతన్ని పట్టుకొన్ని తనదైన శైలిలో విచారించగా భద్రాచలం పట్టణంలోని రాజీవ్ నగర్ కాలనీలోని, మెడికల్ కాలనీలో నిలిపి ఉంచిన రెండు మోటార్ సైకిల్‌లను, 30 తులాల వెండి పట్టీలు, 1 గ్రాము గోల్డ్ రింగ్ దొంగతనం చేసినట్లుగా ఒప్పుకున్నాడు. దొంగతనానికి పాల్పడిన షేక్ ధారుక్ బాబా అలియాస్ చోటు అని వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించడం జరిగిందని తెలిపారు.

## ప్రభుత్వం ఉద్యోగం సంపాదించిన నిరుపేద కుటుంబానికి చెందిన మహిళ

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*

ఇటీవల తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన నర్సింగ్ ప్రభుత్వ ఉద్యోగాల్లో మండల కేంద్రమైన బూర్గంపహాడ్‌లోని అంబేద్కర్ కాలనీకి కేసుపాక భూషణం-వెంకటమ్మ దంపతులకు చెందిన కుమార్తె కేసుపాక మాధవిని ప్రభుత్వ ఉద్యోగం వరించింది. కొత్తగూడెంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో నర్సింగ్ ఆఫీసర్‌గా ఉద్యోగ బాధ్యతలు మాధవి స్వీకరించింది. ఈ మేరకు మండల కేంద్రమైన బూర్గంపహాడ్‌లోని అంబేద్కర్ కాలనీ వాసులు ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించిన మాధవిని ఘనంగా సన్మానించి సత్కరించారు.

### ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల అవగాహన కార్యక్రమంలో

# డిగ్రీ విద్యార్థులు పాలుపంచుకోవడం అభినందనీయం

**-ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్**

*భద్రాచలం (ప్రభాతవార్త):*

ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు కనీస సామర్థ్యాలపై అవగాహన కల్పించడం కోసం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల భద్రాచలంలో చదువుకుంటున్న విద్యార్థులు ఎన్ఎస్ఎస్ యూనిట్ 1, 2 వాలంటీర్లను పిల్లల కోసం కార్యక్రమంలో పాలుపంచుకోవడం చాలా సంతోషమని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ అన్నారు. మంగళవారం భద్రాచలంలోని డిగ్రీ కళాశాల ఆవరణలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 1, 2 ఆధ్వర్యంలో పిల్లల కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై పిల్లలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. గిరిజన విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీయడానికి



ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని ఆయన అన్నారు. అనంతరం డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు మాట్లాడుతూ.. గిరిజన విద్యార్థులకు యూనివర్సిటీ ఫీజు ఆర్థిక భారంగా మారుతుందని పీఓ దృష్టికి తీసుకురాగా, ఈ ఆర్థిక భారాన్ని గిరిజన విద్యార్థుల కొరకు తప్పకుండా ఐటీడీఏ భరిస్తుందని ఆయన వారికి హామీ ఇచ్చారు. అనంతరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల భద్రాచలంలో చదువుతున్న విద్యార్థులు ఎన్ఎస్ఎస్ యూనిట్ వాలంటీర్లను పిల్లల కోసం కార్యక్రమంలో పాలుపంచుకున్న వారితో వారి అనుభవాలను లలిత కుమారి, ఇమ్రాన్ విద్యార్థుల ద్వారా తెలుసుకొని వారిని సరైన నైపుణ్యాలపై ఉద్దేశించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానాచార్యులు జాన్ మిల్టన్, పిల్లల కోసం స్టేట్ బృందం అభిజీత్, రో మిల్ల, అస్ర, ఎన్ఎస్ఎస్ యూనిట్ 1, 2 పీఓలు, ఎస్.శ్యాంప్రసాద్, డాక్టర్ వీరన్న, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# రామాలయం ఈఓ బదిలీ అర్థరహితం

**-భద్రాచలం స్థానికులు**

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:*



భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఈవోగా సంవత్సరకాలం పాటు పనిచేసిన ఈవో ఎల్.రమాదేవి పనితీరు భేష్‌గా ఉందని, ఈవో రమాదేవి పనితీరు ప్రశంసనీయమన్నారు. ఆలనా పాలన కరువైన రామాలయంకు పెద్దదిక్కుగా వ్యవహరించి ఆలయ పరిపాలనను తీర్చిదిద్దిన ఘనత ఈఓ. ఎల్.రమాదేవికే దక్కిందని భద్రాచలం పట్టణ ప్రజలు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ఎన్నో విప్లవాత్మకమైన సంస్కరణలు తీసుకొచ్చి, ఆలయ అభివృద్ధికి ఈవో రమాదేవి చేసిన సేవలు మార్చిపోలేనివి అన్నారు. ఇప్పుడిప్పుడే ఆలయ అభివృద్ధి సాధ్యమవుతున్న నేపధ్యంలో, ఈవో రమాదేవిని మార్చటం, ఆలయ అభివృద్ధికి విఘాతమన్నారు. పాలకమండలి లేకపోయినా, ఓ మహిళా అధికారిని అయినప్పటికీ ధైర్యంగా ముందుకు సాగి, భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం ప్రక్షాళనకు నడుంబిగించిన ఘనత ఈవో రమాదేవిదని అన్నారు. ఇటువంటి చక్కని అధికారిని ప్రోత్సహించాలని, మరికొంత కాలం పాటు ఈవో రమాదేవిని కొనసాగిస్తే, ఆలయ అభివృద్ధి బాట పడుతుందని, ఆ నమ్మకం తమకు ఉందని తెలిపారు. ఆలయాన్ని భ్రష్టు పటిస్తున్న కొంతమంది ఉద్యోగులను, పక్కన పెట్టడమే కాకుండా, అవినీతి ఉద్యోగుల ఆగడాలను చెండాడి భద్రాద్రి రాముని ప్రతిష్టతకు, వన్నెతెచ్చిన ఈవో రమాదేవి అని ఆయన పేర్కొన్నారు. తక్షణమే ఈవో రమాదేవి బదిలీని ఆపేయాలని ఆయన డిమాండ్ చేశారు.

**-నల్ల బ్యాడ్జీలతో దేవస్థానం అధికారులు, అర్చకుల నిరసన**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి బదిలీని వెంటనే నిలిపివేయాలని దేవస్థానం అధికారులు, అర్చకులు, తాత్కాలిక ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఉద్యోగులందరిని సమన్వయం చేస్తూ దేవస్థాన ఆదాయాభివృద్ధికి నిత్యం అనేక సలహాలు ఇస్తూ .. హోదాకు సంబంధం లేకుండా ఉద్యోగులు, అర్చకులతో కలగొలుపుగా ఉండి విశేష కార్యక్రమాలన్ని దిగ్విజయంగా జరిగేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించేవారని వెల్లడించారు. ఏ అధికారి నొచ్చుకోకుండా ప్రణాళిక బద్ధంగా పనులు అప్పగించేవారని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. భద్రాచలం దేవస్థానంకు ఎంతోమంది కార్యనిర్వహణాధికారులు వచ్చి వెళ్ళడం సహజం. కానీ కేవలం ఎల్.రమాదేవి పనితీరుకు భద్రాచలం పట్టణవాసులు, దేవస్థాన అధికారులు, అర్చకులు సైతం బదిలీని వ్యతిరేకిస్తూ నిరసనలు తెలవడం విశేషం.

# గిరి బిడ్డలకు ర్యాంకుల పంట...!

**-జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో గురుకులం బాలికల హవా**

**-పరీక్ష రాసిన 34 మందిలో 18 మంది మెయిన్స్‌కు అర్హత పొందిన గిరి బిడ్డలు**

**-అభినందించిన కళాశాల ప్రిన్సిపాల్**

*భద్రాచలం (ప్రభాతవార్త):*



భద్రాచలం గిరిజన గురుకుల బాలికలు తమ ప్రతిభ చాటారు. జేఈఈ మెయిన్స్ పరీక్ష ఫలితాల్లో గిరి బిడ్డలు మెరిశారు. విడుదలైన పరీక్ష ఫలితాల్లో ర్యాంకుల పంట సృష్టించారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఈ ఏడాది భద్రాచలం గిరిజన గురుకులాని చెందిన 35 మంది ఎంపీపీ బాలికలు జేఈఈ మెయిన్స్ పరీక్షకు హాజరయ్యారు. మంగళవారం విడుదలైన జేఈఈ అడ్వాన్స్ పరీక్షకు క్వాలిపై కావటం గమనార్హం. ఇందులో డి.ఐశ్వర్య 79.065, కే.శ్రావణి 74.57, ఇర్పా స్వాంజిత 68.2, టి.సింధు 67.83 శాతం ఫలితాలు సాధించారు. భద్రాచలం గిరిజన గురుకుల కళాశాల నుంచి హాజరైన 35 మంది గిరిజన బాలికల్లో 18 మంది జేఈఈ మెయిన్స్ అర్హత సాధించి అడ్వాన్స్‌కు క్వాలిపై అవ్వటం అభినందనీయమని గిరిజన గురుకులం కళాశాల ప్రిన్సిపాల్ ఎం.దేవదాసు పేర్కొన్నారు. మంగళవారం కళాశాలలో జరిగిన సమావేశంలో జేఈఈ మెయిన్స్‌లో సత్తా చాటిన గిరి బిడ్డలను ఆయన అభినందించారు. భద్రాచలం ఐటీడీఏ పీఓ ప్రతీక్ జైన్ ప్రత్యేక శ్రద్ధ, ఆర్‌సీఓ టి.వెంకటేశ్వరరాజు ప్రోత్సాహం, గిరిజన గురుకుల సొసైటీ అధికారుల పర్యవేక్షణ, అంకిత భావంతో పాఠాలు బోధించిన లెక్చరర్ల కష్టం, గిరిజన బాలికలు చదువులో రాణించటానికి దోహదపడుతుందోని అన్నారు. గతంలో కూడా ఇదే కళాశాల నుంచి 1 ఐఐటి, 12 ఎన్ఐటీలు, 1 జిఎఫ్‌టిఐ, 1 ట్రిపుల్ ఐటి, 1 ఐజర్, 1 ఎంబీబీఎస్ సీట్లను భద్రాచలం గిరిజన గురుకుల కళాశాల బాలికలు సాధించడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రేమికుల రోజుకాదు.. వీరసైనికుల త్యాగదినంగా జరుపుకుందాం

**- హిందూ సంస్కృతి**

**పరిరక్షణ అధ్యక్షుడు సోమిరెడ్డి**

*జనగామ టౌన్, ఫిబ్రవరి13 (ప్రభాతవార్త) :* ప్రేమికుల రోజు(వాలెంటైన్) అని ఈనెల 14వ (బుధవారం) వేడుకలు జరగనివ్వమని, ఈరోజు వీరసైనికుల త్యాగదినంగా జరుపుకుందామని హిందూ సంస్కృతి పరిరక్షణ అధ్యక్షుడు సోమిరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వాలెంటైన్‌కి దేశానికి ఎలాంటి సంబంధం లేదని, ఫిబ్రవరి 14వ తేదీరోజు పుల్వామా ఘటనలో మరణించిన సీఆర్‌పీఎఫ్ వీరసైనికుల త్యాగ దినంగా జరుపుకుందామని ఆయన పిలుపునిచ్చారు. దేశంకోసం అమరులైన పుల్వామ ఘటన వీరుల త్యాగదినం జరుపాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ప్రేమికుల రోజు పేరిట హడావిడి చేస్తే అడ్డుకుంటామని ఈసందర్భంగా హెచ్చరించారు. దేశ సంస్కృతి



సాంప్రదాయాలను నాశనం చేసేందుకు కొన్ని శక్తులు బలంగా ముందుకు వస్తున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రేమాను రాగాలకు ప్రతిరూపమే భారతదేశం అని, కానీ ప్రత్యేకంగా ఒకే ఒక్కరోజు ప్రేమరోజు అంటూ పిచ్చివేషాలు వస్తే వాటిని తిప్పికొట్టాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.

## కాంగ్రెస్‌పార్టీ నూతన గ్రామ కమిటీల ఎన్నిక

*బచ్చన్నపేట, ఫిబ్రవరి13 (ప్రభాతవార్త) :*



కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు బచ్చన్నపేట మండలంలోని కేశిరెడ్డిపల్లి, కొడ్వటూరు, బోనకొల్లూరు, బసిరెడ్డిపల్లి కాంగ్రెస్ గ్రామశాఖ కమిటీలను మంగళవారం ఎన్నుకున్నారు. కేసిరెడ్డిపల్లి గ్రామశాఖ అధ్యక్షునిగా బాల్నె రమేష్, ఉపాధ్యక్షునిగా దామెర బాలనర్సయ్య, ప్రధాన కార్యదర్శిగా ఉమ్మడి దర్శన్‌రెడ్డి, యూత్ అధ్యక్షునిగా ఎండి.రహీంకాన్ ఎన్నికయ్యారు. కొడ్వటూరు గ్రామశాఖ అధ్యక్షునిగా మల్లం శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షులుగా ఇమ్మడి రమేష్‌రెడ్డి పాశాల చిరంజీవి, యూత్ అధ్యక్షునిగా మినలాపురం బాలసిద్దులు, ఉపాధ్యక్షులుగా ఎండి.ఇర్ఫాన్ ఎన్నికయ్యారు. అలాగే బోనకొల్లూరు గ్రామశాఖ అధ్యక్షునిగా బోదాసు స్వామి, ఉపాధ్యక్షులుగా చేర్యాల నరసింహులు, ప్రధాన కార్యదర్శిగా బోదాసు శేఖర్, యూత్ అధ్యక్షునిగా దయ్యాల నరేష్, బసిరెడ్డిపల్లి గ్రామశాఖ అధ్యక్షునిగా బాలగోని కనకయ్యగౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు అల్వాల ఎల్లయ్య, నూకల బాల్‌రెడ్డి, జంగిటి విద్యానాథ్, ఈదులకంటి వెంకట్‌రెడ్డి, బొమ్మెర్ల వేణు వందన, బందారం క్రాంతికుమార్, బండకింది హరిబాబు, గాలికృష్ణ, ఆరగొండ పరుశరాములు, మండల ముఖ్యనాయకులు గంగం బుచ్చిరెడ్డి, దండుల లక్ష్మయ్య, కర్ణాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నల్గొండ సభకు తరలిన బీఆర్‌ఎస్ శ్రేణులు

*రఘునాథపల్లి, ఫిబ్రవరి13 (ప్రభాతవార్త) :*



క్రిష్ణబేసిన్ ప్రాజెక్టులకు క్రిష్ణ రివర్ మేనేజ్మెంట్ బోర్డు కేంద్ర ప్రభుత్వానికి అప్పగిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న తెలంగాణ వ్యతిరేక వైఖరిని ఖండిస్తూ కేంద్రం నుంచి తెలంగాణ సాగునీటి హక్కులను కాపాడుకునేందుకు నల్గొండలో నిర్వహించిన భారీ బహిరంగ సభకు మండలం నుంచి బీఆర్‌ఎస్ శ్రేణులు అధికసంఖ్యలో తరలివెళ్లారు. ఈసందర్భంగా సభకు తరలివెళ్లే వాహనాలను మాజీ జడ్పీటీసీ మారజోడు రాంబాబు జెండా ఊపి తరలించారు. తరలివెళ్లిన వారిలో జడ్పీటీసీ సభ్యులు అజయ్, మాజీ ఎంపీపీ మల్కాపురం లక్ష్మయ్య, నాయకులు మాజీ ఎంపీపీ ఎర్రోళ్లకుమార్‌గౌడ్, నాయకులు చెంచు రమేష్, నామాల బుచ్చయ్య, వడ్లకొండ శివప్రసాద్, మోదు తిరుపతి, నీల ఆగయ్య, రేసుకుమార్, ఉమ్మగోని ఉప్పలయ్య, శంకరి శ్రీనివాస్, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## అడవిపందులను రక్షించిన అధికారులు

*రఘునాథపల్లి, ఫిబ్రవరి13 (ప్రభాతవార్త) :*



ప్రమాద వశాత్తు బావిలోపడిన అడవిపందులను అటవీశాఖ అధికారులు రక్షించి అడవిలో వదిలిన సంఘటన మండలంలోని మేకలగట్టు గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. ఎఫ్ఆర్‌వో కొండల్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికిచెందిన వేల్పుల లక్ష్మీకి సంబంధించిన వ్యవసాయ బావిలో ఏడు అడవిపందులు ప్రమాదవశాత్తు పడ్డాయి. స్థానికులు గమనించి అటవీశాఖ అధికారులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలం వద్దకు చేరుకొని అడవిపందులను స్థానికుల సహాయంతో బయటకు తీసి గాయపడిన వాటిని రఘునాథపల్లి పశువైద్యశాలలో చికిత్స చేయించి అడవిలో వదిలేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వన్యప్రాణులను రక్షించే బాధ్యత మనందరిదని, ఎవరూ అడవిపందులు, ఇతర జంతువులకు హాని కల్గించడం, చంపడం నేరమని దీనిపై మండల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది ఇజాజ్ హిమద్, రమేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## హత్యాయత్నం చేసిన తండ్రి కొడుకుల రిమాండ్

**సీఐ మహేందర్‌రెడ్డి**

*పాలకుర్తి, ఫిబ్రవరి13 (ప్రభాతవార్త) :*




హత్యాయత్నం చేసిన తండ్రి కొడుకులను రిమాండ్ చేసినట్లు సీఐ మహేందర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం పాలకుర్తి ఎస్ఐ ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సీఐ మహేందర్‌రెడ్డి వివరాలను వెల్లడించారు. వారు తెలిపిన వివరాల మేరకు...పాలకుర్తి మండలం లక్ష్మీనారాయణపురం గ్రామంలో గుట్టి భిక్షపతిపై అదే గ్రామానికి చెందిన మజ్జిగ యాదగిరి, అతని కొడుకు మజ్జిగ వీరస్వామి ఇద్దరు భూతగాదా విషయంలో గొడ్డలితో భిక్షపతిని చంపే ప్రయత్నం చేయగా అతని మెడ, కాలుపై గాయాలు అయ్యాయి. ఈమేరకు జోగు సాయికుమార్ పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు వారిపై కేసునమోదు చేసినట్లు తెలిపారు. భిక్షపతిని చంపడానికి ప్రయత్నించిన తండ్రి కొడుకులు ఇద్దరిని మంగళవారం రిమాండ్ చేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా సీఐ మహేందర్ మాట్లాడుతూ చట్టవ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే వారిని జైలుకు పంపించడంతోపాటు రౌడీషీట్ ఓపెన్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. నిందితులను అరెస్టు చేయడంలో ప్రతిభ కనబరిచిన ఎస్ఐ ఎం.సాయిప్రసన్నకుమార్, కానిస్టేబుళ్లు రాజేందర్, నరేష్‌లను సీఐ అభినందించారు.

## చుక్కా రామయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాటర్‌ప్లాంట్ బహుకరణ

*పాలకుర్తి, ఫిబ్రవరి13 (ప్రభాతవార్త) :*



పాలకుర్తి మండలం గూడూరు గ్రామంలో గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో చుక్కారామయ్య ఫౌండేషన్ సహకారంతో మినీ వాటర్‌ప్లాంట్ ఏర్పాటు చేశారు. ఫౌండేషన్ అధ్యక్షుడు మాచర్ల పుల్లయ్య, సభ్యులు ఎ.మహేందర్, బి.దేవేందర్, ఎం.సతీష్, ప్రేమ్‌కుమార్, సిహెచ్.కుమార్, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ నాగవల్లి, వార్డెన్ అలేఖ్య పాల్గొన్నారు.




## విద్యార్థులకు భాగం సేవ ఫౌండేషన్ చేయూత



*చింతకాని, ఫిబ్రవరి 13, (ప్రభాతవార్త)*

భాగం ఫౌండేషన్ సేవా కార్యక్రమాలను విస్తృతం చేయాలని భాగం ఫౌండేషన్ సభ్యులు రాధాకృష్ణ అన్నారు. దీనిలో భాగంగా సేవా ఫౌండేషన్ నిర్వాహకులు ఎన్ఆర్ఐ భాగం రాకేష్ మండల పరిధిలోని చిన్నమండవ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు అల్పాహారం నిమిత్తం సేవా ఫౌండేషన్ తరుపున ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా సేవా ఫౌండేషన్ సభ్యులు రాధాకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. 10వ తరగతి ఉత్తీర్ణత సాధించి అత్యుత్తమ మార్కులు సాధించి విద్యార్థులకు ఫౌండేషన్ తరుపున సాయం చేస్తామన్నారు. భాగం సేవా ఫౌండేషన్ ద్వారా సేవలందిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న నిర్వాకులు భాగం రాకేష్‌ను గ్రామస్తులు పాఠశాల యాజమాన్యం అభినందించారు. ఈ కార్యక్రమంలో భాగం పాపారావు, భాగం నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు ధర్మరాజు ఖాన్ సైదులు, గ్రామ పెద్దలు పరచగాని వెంకట రాములు, రమేష్, ఆత్మకూర్ రవికుమార్, పూర్వ విద్యార్థుల రాంబాబు, సతీష్ జానీ తదితరులు పాల్గొన్నారు.

## చింతకాని ఎంపిడిఓగా రామయ్య

*చింతకాని, ఫిబ్రవరి 13, (ప్రభాతవార్త)*



మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఆర్.రామయ్యను నియమిస్తుట్లు ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో నాగర్ కర్నూల్‌లో పని చేస్తున్న రామయ్య చింతకాని ఎంపిడిఓగా మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ రామయ్య మాట్లాడుతూ మండలంలోని అధికారులు, అనధికారులు నాయకులు ప్రతి ఒక్కరూ పార్టీలకతీతంగా సహకరించాలని కోరారు.

## రేవంత్‌రెడ్డికి స్వాగతం పలికిన పార్టీ శ్రేణులు

*రఘునాథపల్లి, ఫిబ్రవరి13 (ప్రభాతవార్త) :*

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి ప్రత్యేక బస్సులో రోడ్డుమార్గం నుంచి మేడిగడ్డ బ్యారేజీ సందర్శనకు వెళ్తుతున్న సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి సింగపురం ఇందిర కోమల్ల టోల్‌ప్లాజా వద్ద కాంగ్రెస్‌పార్టీ శ్రేణులతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాదె రమేష్, మేకల నరేందర్, గాదె మహేందర్‌రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు కోళ్లరవిగౌడ్, ఎస్సీసెల్ మండల ఇన్‌చార్జి జీడికంటి రాజ్‌కుమార్, తోటకూరి రమేష్, కొలిపాక మల్లేశ్, రంగురాజు, గుగులోతు కొంరెల్లి, ఎంపీటీసీలు పేర్నె ఉశరవి, అల్లిబిల్లి కృష్ణ, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## శరవేగంగా జరుగుతున్న జాతర పనులు

*చిల్పూర్, ఫిబ్రవరి13 (ప్రభాతవార్త) :*

లింగంపల్లి, శ్రీపతిపల్లి, కొండాపూర్‌లో ఈనెల 21నుంచి 24వరకు జరుగుతున్నటువంటి శ్రీసమ్మక్క సారలమ్మ మినీ మేడారం జాతర పనులను శరవేగంగా జరుపుతున్నారు.అత్యంత వైభవంగా జరిగే పండగ అమ్మవారం పండుగ అని దాదాపు రెండులక్షల మంది వరకు భక్తులు రావడం జరుగుతుందన్నారు. భక్తులకు అన్ని రకాల రోడ్లు, వసతులు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. భక్తులు అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## ఎస్ఏ పరీక్ష మూల్యాంకన తనిఖీ



*కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 13 - ప్రభాతవార్త:*
రామవరంలోని ఎస్సీబీ నగర్‌లో ఉన్న మోడ్రన్ ఇఖ్రా పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల ఎస్ఏ పరీక్షల తనిఖీ జరిగింది. ఈ సందర్భంగా తనిఖీ బృందం అధికారి కల్యాణ్ శర్మ, బృందం సభ్యులు నగేష్, హఫీజున్, శంకర్, మాధవీలత, తారాచంద్, వీరబాబులు విద్యార్థులు, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. విద్యార్థుల జీవితాల్లో పదవ తరగతి అతి ముఖ్యమైన మెట్టు అని, జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవాలంటే కష్టపడి చదవాలని అన్నారు. మిగిలిన సమయాన్ని ప్రణాళికా బద్ధంగా సబ్జెక్టు వైజ్‌గా చదివి స్కూల్‌కు, జిల్లాకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ అబ్దుల్ బాసిత్, హెచ్ఎం పర్వీన్ సుల్తానా, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డైరీ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జెన్కో డైరెక్టర్



*పాల్వంచ అర్బన్, ఫిబ్రవరి 13 - ప్రభాతవార్త:*
టీఎస్ పవర్ డిప్లమా ఇంజనీర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతనంగా రూపొందించిన 2024 డైరీ, క్యాలెండర్‌ను టీఎస్ జెన్కో డైరెక్టర్ (థర్మల్) బి. లక్ష్మయ్య చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. మంగళవారం కేటీపీఎస్‌ను సందర్శించేందుకు వచ్చిన ఆయనను అసోసియేషన్ ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీఈ వెంకటేశ్వరరావు, ప్రభాకర్‌రావు, శ్రీనివాసబాబు, ఎస్ఈలు రాజ్‌కుమార్, ఎం.శ్రీనివాసరావు, అసోసియేషన్ ప్రతినిధులు వై.వెంకటేశ్వర్లు, సీతారామరెడ్డి, వేణుగోపాల్, సుందర్‌రావు, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి సైన్స్ పోటీల్లో జూలూరుపాడు విద్యార్థికి ప్రథమ బహుమతి



*జూలూరుపాడు, ఫిబ్రవరి 13 - ప్రభాతవార్త:*
జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఈ నెల 12వ తేదీన జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం సింగరేణి ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వివిధ పోటీల్లో జూలూరుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ప్రతిభ కనపర్చి ప్రథమ బహుమతిని అందుకున్నాడు. సుస్థిర భవిష్యత్తుకు సైన్స్ అనే ప్రధాన అంశంలో జరిగని కవితల పోటీలో పాల్గొన్న హరింద్రనాథ్ వార్దెయ అనే 9వ తరగతి విద్యార్థి చెట్టు ప్రాముఖ్యతను తెలిపే కవితను రాసినందుకు గాను ప్రథమ బహుమతిని పొందడమే కాకుండా రాష్ట్రస్థాయి పోటీకి అర్హత సాధించాడు. ఈ విద్యార్థిని మంగళవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో హెచ్ఎం లక్ష్మీనర్సయ్య, సైన్స్ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు రామిశెట్టి శ్రీనివాసరావు, శాంతకుమారి, లలిత, కృష్ణలు అభినందించారు.

## దేశవ్యాప్త బంద్‌ను జయప్రదం చేయండి




*కొత్తగూడెం, ఫిబ్రవరి 13 - ప్రభాతవార్త:*
ఈ నెల 16వ తేదీన జరిగే దేశవ్యాప్త బంద్‌ను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్ అన్నారు. స్థానిక శేషగిరి భవన్‌లో మంగళవారం గోడపత్రికను ఆవిష్కరించారు. సంఘటిత, అసంఘటిత కార్మికులపై ఉక్కుపాదం మోపిన మోడీ ప్రభుత్వంను గద్దె దింపాలని అన్నారు. గత పది సంవత్సరాలుగా కేంద్రంలో పాలన సాగిస్తున్న బీజేపీ ప్రభుత్వం కార్మికులపై అనేక రకాల కేసులను మోపిందని, నల్ల చట్టాలను తీసుకొచ్చి రైతుల ఆర్థిక వ్యవస్థపై భారం మోపిందని అన్నారు. లౌకిక వాదం ఉన్న భారతదేశంలో కుల, మత విధ్వంసాలు సృష్టిసునందని ఆరోపించారు. మోడీ పాలనకు విస్తు చెందిన దేశ ప్రజలు తిరుగుబాటుకు సిద్ధమయ్యారని, 16వ తేదీన జరిగే ఈ బంద్‌లో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గెద్దాడు నగేష్, కంచర్ల జమలయ్య, వంగా వెంకట్, వీరన్న సతీష్, భూక్యా శ్రీనివాస్, రత్నకుమారి, మల్లికార్జున్‌రావు, వీరస్వామి, విశ్వనాథం, లక్ష్మీలు పాల్గొన్నారు.

## పాల్వంచ తహసీల్దార్ నాగరాజు బదిలీ

*పాల్వంచ, ఫిబ్రవరి 13 - ప్రభాతవార్త:*



పాల్వంచ మండల తహసీల్దార్ నాగరాజును బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన స్థానంలో మహబూబాబాద్ జిల్లా నరసింహులు పేట తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న వివేక్‌ను పాల్వంచ తహసీల్దార్‌గా నియమించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... కేటాయించిన మండలాల్లో తహసీల్దార్‌లు విధుల్లో చేరి నివేదికలు అందజేయాలని ఆదేశించారు.

## బదిలీ అయిన తహసీల్దార్‌కు సన్మానం



*చంద్రుగొండ, ఫిబ్రవరి 13 - ప్రభాతవార్త:*
బదిలీ అయిన తహసీల్దార్ సాదియా సుల్తానకు కార్యాలయంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. అధికారులు, సిబ్బంది శాలువలు, పూలమాలలతో సత్కరించి వీడ్కోలు పలికారు. ముస్లీం మైనార్టీ ఆధ్వర్యంలో స్తానిక ముస్లీం మైనార్టీ నాయకులు ఆమెను శాలువ కప్పి వీడ్కోలు పలికారు. ఉన్నత పదవులు అదిరోహించాలని కోరారు. డీటీ ప్రసన్న, రఘు, శ్రీను, పాషా, సైదా, పద్మ, ముస్లీం నాయకులు యాకూబ్ ఆలీ, నాబీద్, సాబీర్, ఎండీ షబ్బీర్, రహీం సాబ్, అజ్గర్ ఆలీ, అతీఖ్ తదితరులు పాల్గొన్నారు.

## చింతలచెర్వు మినీ ట్యాంక్‌బండ్ పనులను పూర్తి చేయండి



*పాల్వంచ రూరల్, ఫిబ్రవరి 13 - ప్రభాతవార్త:*
పాత పాల్వంచలోని చింతలచెరువు కట్టపై నిర్మిస్తున్న మినీ ట్యాంక్‌బండ్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. రూ.10 కోట్లతో పాత పాల్వంచ చింతలచెరువు మినీ ట్యాంకు బండ్ నిర్మాణ పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. నిర్మాణ వివరాలను ఇరిగేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ట్యాంక్‌బండ్ నిర్మాణం కోసం రైతులు యాసంగి పంటను నిలిపివేశారని, నిర్మాణాల్లో జాప్యం జరిగితే రెండో పంట కూడా వేయలేక రైతులు అప్పులపాలవుతారని అన్నారు. మంచినీటి సరఫరాకు చరనయలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ రాజేష్, ఇరిగేషన్ ఏఈఈ బానోత్ మంగు నాయక్, కాంట్రాక్టర్ చిట్యాల రవీందర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, మహిళా రైతులు పాల్గొన్నారు.




## బీమా చెక్కు పంపిణీ



*చంద్రుగొండ, ఫిబ్రవరి 13 - ప్రభాతవార్త:*
మండల కేంద్రమైన చంద్రుగొండలోని డీసీసీబీ బ్యాంకు నుంచి బాధితురాలికి మంజూరైన చెక్కును రూ.2 లక్షలు మంగళవారం పంపిణీ చేశారు. అన్నపురెడ్డిపల్లికి చెందిన పోతుగంటి బాలాజీ ఇటీవల మృతి చెందాడు. నామిని అయిన అతడి భార్య పోతుగంటి లక్ష్మీకి బ్యాంకు మేనేజర్ రాగమయి బీమా చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు అధికారులు పూర్ణచందర్, ప్రియాంక, సృజన పాల్గొన్నారు.

## నారిశక్తి వందన్ అభియాన్ కార్యక్రయాన్ని విజయవంతం చేయాలి

### - బీజేపీ జిల్లా అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్



*కొత్తగూడెం, ఫిబ్రవరి 13 - ప్రభాతవార్త:*
భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు కొత్తగూడెం బీజేపీ జిల్లా కార్యాలయంలో నారీ శక్తివందన్ అభియాన్ వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్ హాజరై ప్రసంగించారు. మహిళా స్వయం సహాయక సంఘాలు, ఎన్జీవోల సభ్యులతో ప్రధాని మోడీ ఈ నెల 23వ తేదీన



నేరుగా వర్చువల్ సమావేశాన్ని నిర్వహిసానతరని, ఈ కార్యక్రమాన్ని ప్రతీ మండలంలో పెద్ద సంఖ్యలో డ్వాక్రా గ్రూపు మహిళలు వీక్షించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మహిళలకు ఆర్థిక స్వావలంబన కలినపంచే విధంగా ఆనాటి ప్రధాని ఆటల్ బీహార్ వాజ్పేయి ఈ సంఘాలను ఏర్పాటు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో అభియాన్ కో ఆర్డినేటర్ చింతలచెర్వు శ్రీనివాసరావు, తాటిపాముల ఐలయ్య, చిర్రా సరస్వతి, ముక్కెర కోటేశ్వరి, స్వాతి, బిజ్జం శ్రీనివాస్‌రెడ్డి, కొమ్ము వంశీకుమార్, బిట్రగుంట క్రాంతికుమార్, దోమల రమేష్, సలీం, బాలరాజు, దోమల మహేష్, గొడుగు శ్రీధర్, భూక్యా రాజేష్, బాలాజీ నాయక్, లింగంపలిలన రమేష్, అనుముల శ్రీనివాస్, రాంమోహన్‌రావు, దారా నాగేశ్వరరావు, శివప్రసాద్‌లు పాల్గొన్నారు.

# రైతు వ్యతిరేకి కాంగ్రెస్ ప్రభుత్వం: మాజీ ఎమ్మెల్యే పెద్ది

-వరికి బోనస్ పేరుతో

రైతులకు కాంగ్రెస్ మోసం

-వరిదాన్యానికి 500 బోసన్

ఇస్తామంటూ నేడు

మాటమార్చిన కాంగ్రెస్

-రైతులను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ

నర్సంపేట, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

వరి ధాన్యానికి మద్దతు ధరకంటే 500 బోనస్ ఇచ్చి తీసుకుంటామని మిగతా పంటలకు కూడా బోనస్‌లు ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి మాటమార్చుతున్నారని కాంగ్రెస్ రైతు వ్యతిరేక విధానాలను ఖండిస్తున్నామని ఇది రైతు వ్యతిరేక ప్రభుత్వమని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ధరలు పడిపోయినప్పుడు మాత్రం బోనస్ ఇస్తాం అంటూ మీడియా సాక్షిగా మాట్లాడిన కాంగ్రెస్ ధరణి మెంబర్ కాంగ్రెస్ నాయకుడు కోదండరాం రెడ్డి. మద్దతు ధర పడిపోతే ప్రభుత్వాలే రైతులకు (మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్) ద్వారా ప్రభుత్వాలే మద్దతు దరకు కొనుగోలు చేయాలని చట్టమే ఉందన్నారు. కేసిఆర్ ప్రభుత్వం అలాగే కొనుగోలు చేసింది. వీళ్ల కొత్తగా కలిపి ఇచ్చేదేముంది? కాంగ్రెస్ మ్యానిఫెస్టోలోని



పేజీ-8లో స్పష్టంగా మద్దతు దరతో పాటు, ఏఏ పంటకు ఎంత బోనస్ చెల్లిస్తారో స్పష్టంగా ఉంది. అది చూసే రైతులు నీకు ఓట్లు వేసారు. క్వింటాకు 500 రూపాయలు బోనస్ రైతులకు ఇస్తామనే విషయాన్ని పొందుపరిచి నేడు మాటమార్చడం రైతులను అవమానించటమే అవుతుందన్నారు. కాంగ్రెస్ గ్యారంటీల పేరుతో రైతులను మోసం చేసింది. ఇప్పటికే రైతు భరోసా 15వేలు వేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక పాత పద్దతిలోనే అదికూడా అసంపూర్ణంగా రైతుబంధు వస్తుంది. ఇప్పటికే రైతులు రైతుబంధు కోసం ఎదురుచూస్తున్నారన్నారు. ఈ ప్రకటనలో మరోసారి కాంగ్రెస్ ఎగ్గొట్టిందన్నారు. కేసిఆర్ పాలనలో మద్దతుదరతో ప్రభుత్వమే రైతు కల్లాల వద్దకు వచ్చి ద్వారా కొనుగోలు చేసింది. రైతన్నలకు ఎప్పుడూ ఇలాంటి పరిస్థితి తలెత్తలేదన్నారు. కాంగ్రెస్ స్టార్ క్యాంపెయినర్లు, రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ, రేవంత్‌రెడ్డిలో తమ మ్యానిఫెస్టోలో, ప్రచారంలో బోనస్ హామి గుప్పించి నేడు మాటమార్చడం మేయమైన చర్య అన్నారు. మోసపూరిత కాంగ్రెస్ పార్టీకి రైతులు బుద్ది చెప్పాలి. బిఆర్ఎస్ ప్రభుత్వం, కేసిఆర్‌పై అసత్యాలతోనే కాంగ్రెస్ కాలం వెల్లదీస్తుంది. హామీలు అమలు చేయకుండా ప్రజలను రైతులను మభ్యపెడుతుందన్నిరు. హామీలు అమలు చేయకుండా తప్పించుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రైతులు నిలదీయాలి. కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ది చెప్పాలన్నారు.

## దేశవ్యాప్త సమ్మెను పంచాయతీ ఉద్యోగ కార్మికులు జయప్రదం చేయాలి

నెక్కొండ, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

16న జరిగే దేశవ్యాప్త సమ్మెను పంచాయతీఉద్యోగ కార్మికులు జయప్రదం చేయాలని తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు భూక్య నరేష్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ నరేంద్రమోడి ప్రభుత్వం 48 చట్టాలను నాలుగు కోడులుగా విభజించి కార్మిక వర్గానికి తీరని అన్యాయం చేసిందని కనీస వేతన చట్టాలు పిఎఫ్, ఈయస్ఐ సౌకర్యం కాని పని గంటలు గాని లేకుండా కార్మికుల సంఘం పెట్టుకునే హక్కు మాట్లాడే హక్కు లను నిర్వీర్యం చేస్తూ తీసుకున్న నిర్ణయాలను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్త సమ్మెలో కార్మిక వర్గంతో పాటు గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు కూడా పాల్గొంటారని కనీస వేతనాలు 26వేలు అమలు చేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, పంచాయతీ ఉద్యోగులకు 51వ జీవో సవరణ చేయాలని, మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని, ఎనిమిది గంటల పని విధానాన్ని కొనసాగించాలని ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాలని విధి నిర్వహణలో మరణించిన కార్మికునికి పదిలక్షల రూపాయలు ప్రభుత్వమే ఇవ్వాలని మరణించిన కార్మికుల దహన సంస్కారాలకు 20వేలు చెల్లించాలని వారంతపు పండుగ సెలవులు ఇవ్వాలని కోరుతూ ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మెలో పంచాయతీ కార్మికవర్గం అందరూ పాల్గొనాలని తెలిపారు.

## మద్దిమేడారం జాతర హుండీల ఏర్పాటు

నల్లబెల్లి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం నాగరాజుపల్లి గ్రామపంచాయతీ శివారు మద్దిమేడారం సమ్మక్క సారక్క జాతర ప్రాంగణంలో దేవాదాయ శాఖ అధికారులు రాభోయే మేడారం జాతర కోసం మంగళవారం హుండీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దేవాదయ శాఖ ఇన్స్పెక్టర్ నందరం కవిత మాట్లాడుతూ జాతర ప్రారంభం కంటే ముందు జాతర ప్రాంగణంలో దేవాదాయ శాఖ ఉన్నతాధికారుల ఆదేశానుసారం హుండీలను ఏర్పాటు చేసి వాటికి సీల్ వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఎగ్జిక్యూటీవ్ అధారిటీ బి.బిక్షమాచారి, రెవిన్యూ ఇన్స్పెక్టర్, రాజేంద్రప్రసాద్, పోలీస్ సిబ్బంది, ఇతర పూజారులు, దురిశెట్టి సమ్మయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## నూతన సీఐని మర్యాదపూర్వకంగా కలిసిన పట్టణ అధ్యక్షుడు

నర్సంపేట, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

నర్సంపేట నూతన సిఐగా బాధ్యతలు చేపట్టిన రమణమూర్తిని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. ఆయనతో పాటు నర్సంపేట మండల అధ్యక్షులు బానోతు లక్ష్మణ్‌నాయక్, కౌన్సిలర్ ఎలకంటి విజయ్‌కుమార్, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్‌రెడ్డి, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షులు దూడెలా సాంబయ్య, మాజీ వార్డు నెంబర్ మేరుగు సాంబయ్య, పేరం బాబురావు, జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు మహమ్మద్ మసూద్, అధికార ప్రతినిధి గుంటి వీరప్రకాష్, నర్సంపేట పట్టణ కార్యదర్శులు మోటం రవికుమార్, నాంపెల్లి వెంకటగౌడ్, నర్సంపేట పట్టణ ప్రచార కార్యదర్శి జన్ను మురళి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐదవ డివిజన్ అధ్యక్షులు పున్నం నరసింహారెడ్డి, 8వ డివిజన్ అధ్యక్షులు గిరగాని రమేష్, 13వ డివిజన్ ఇంచార్జి శ్రీరామోజు మురళి, 14వ డివిజన్ అధ్యక్షులు డిష్‌బాబా, 20వ డివిజన్ అధ్యక్షులు రామగోని శ్రీనివాస్, 23వ డివిజన్ అధ్యక్షులు పెద్దపల్లి శ్రీను, మహ మ్మద్ అయూబ్‌ఖాన్, కొప్పు అశోక్, దేశిసాయి పటేల్ పాల్గొన్నారు.



## గ్రామీణ బందును జయప్రదం చేయండి

నర్సంపేట, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె గ్రామీణ ఇబ్బందులు జయప్రదం చేయాలని ఏఐఎఫ్‌టియు(న్యూ) రాష్ట్ర అధ్యక్షుడు మోడం మల్లేషం, బీఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అనంతగిరి రవిలు అన్నారు. మంగళవారం ఆల్ ట్రేడ్ యూనియన్ సమావేశం ఏఐటియుసి జిల్లా కార్యదర్శి గుంపెల్లి మునీశ్వర్ అధ్యక్షతన సిపిఎం కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎన్నో పోరాటాల ఫలితంగా సాధించుకున్న కార్మిక చట్టాలను కార్పొరేట్ శక్తులకు ఉపయోగపడే విధంగా సవరణలు చేసి నాలుగు కోడులుగా మార్చారని అన్నారు.




## భద్రాచలం శ్రీరామ పాదయాత్ర భక్తులకు అన్నదానం



ములకలపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :

దమ్మపేట మండలం పట్వారిగూడెం నుంచి భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయానికి పాదయాత్రగా వెళుతున్న శ్రీరామ భక్తులకు మంగళవారం జగన్నాధపురం రైతువేదిక వద్ద కమలాపురం గ్రామానికి చెందిన చీమకుర్తి సాంబశివరావు-చంద్రకళ దంపతులు, కుమారుడు అజిత్ రామభక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ అన్నదానంలో రామభక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చీమకుర్తి దుర్గాప్రసాద్, కృష్ణారావు, జ్యోతి, లక్ష్మీ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఊటచెరువులో చేతిపంపునకు మరమ్మతులు...తీరిన నీటిసమస్య



ములకలపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :

మండల పరిధిలోని తాళ్లపాయ పంచాయతీ వల్ల ఆదివాసీ గ్రామమైన ఊటచెరువు గుంపులో చేతిపంపు గత ఆరు నెలలుగా పనిచేయకపోవడంతో 20 ఇళ్లున్న ఆదివాసీ కుటుంబాల్లో మహిళలు నీటికోసం సమీప చెరువు, వాగుల్లోంచలమల ద్వారా తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయితే గ్రామంలో చేతిపంపు మరమ్మతులకు గురికావడంతో ఇటీవల గూడెనికి వచ్చిన ములకలపల్లి వాసి, కారేపల్లి ఎస్సై పుష్పాల రామారావు దృష్టికి ఈ విషయాన్ని తీసుకురావడంతో చేతిపంపునకు మరమ్మతులు చేయిస్తామని హామీ ఇచ్చి మంగళవారం మరమ్మతులు చేయించారు. దీంతో నీటి సమస్య తీరడంతో ఆదివాసీ కుటుంబాల్లో మహిళలు ఎస్సై రామారావుతో పాటు సమస్యను వివరించిన పుష్పాల చందర్‌రావు, తాళ్లపాయ మాజీ సర్పంచ్ బైటి రాజేష్, సాయి, స్థానిక నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## దేశవ్యాప్త సమ్మె, గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలి

కురవి,ఫిబ్రవరి13,ప్రభాతవార్త

కేంద్ర బిజెపి కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 16న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మె, గ్రామీణ భారత్ బంద్‌లో అన్నివర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని సిపియం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆకుల రాజు పిలుపునిచ్చారు. మంగళవారం సంబందిత వాల్‌పోస్టర్‌లను ఆవిష్కరించారు. ప్రధాని నరేంద్రమోడి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభిస్తుందని, కనీస వేతనాలు ఇవ్వడంలో పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలన్ని తుంగలో తొక్కారని విమర్శించారు. ఈ నెల 16న జరిగే సమ్మెలో యావత్ ప్రజలు పాల్గొనాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో కోటయ్య, నల్లపు సుధాకర్, మల్లయ్య, కిషన్, వెంకన్న, కృష్ణ, కృష్ణయ్య పాల్గొన్నారు.

# 16న జరిగే దేశవ్యాప్త బంద్‌కు సీపీఎం సంపూర్ణ మద్దతు

**- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వీరయ్య**

**- కార్మిక, కర్షక, ఐక్యతతో కార్పొరేట్, మతతత్వ విధానాలను తిప్పికొడతాం : పోతినేని సుదర్శన్**




కొత్తగూడెం, ఫిబ్రవరి 13 - ప్రభాతవార్త: భారతదేశంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ మతతత్వ విధానాల నుంచి దేశాన్ని రక్షించుకోవడం కోసం ఈ నెల 16వ తేదీన జరిగే దేశ వ్యాప్త సమ్మె, బంద్‌కు సీపీఎం పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వీరయ్య, పోతినేని సుదర్శన్‌లు తెలిపారు. మంగళవారం నాడు మంచికంటి భవన్‌లో సీపీఎం జిల్లాప్లీనరీ సమావేశం నిర్వహించారు. సమావేశాలు ప్రారంభం సూచికగా సీపీఎం సీనియర్ నాయకులు కాసాని ఐలయ్య పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఏజే రమేష్, జ్యోతి, పుల్లయ్యల అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. దేశాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, దేశాన్ని లూటీ చేస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని అన్నారు. దేశ సంపదను కార్పోరేట్లకు దోచి పెడుతూ రైతులు సామాన్య ప్రజలను దోపిడీ చేస్తుందని విమర్శించారు. అటవీ హక్కుల చట్టం ప్రకారం పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని, కనీస మద్దతు ధర చట్టం చేయాలని, కార్మిక చట్టాల మార్పులను రద్దు చేయాలని, ఉపాధి హామీ పథకానికి నిధులను పెంచాలని, కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అన్నవరపు కనకయ్య, మచ్చ వెంకటేశ్వర్లు, కొలగాని బ్రహ్మచారి, ఎంబీ నర్సారెడ్డి, కారం పుల్లయ్య, లిక్కి బాలరాజు, రేపాకుల శ్రీనివాస్, అన్నవరపు సత్యనారాయణ, కొండపల్లి శ్రీధర్, దొడ్డ రవికుమార్, భూక్యారమేష్, వీర్ల రమేష్, నిమ్మల వెంకన్న, ముదిగొండ రాంబాబు,



యలమంచిలి వంశీ, గద్దల శ్రీను, కొండబోయిన వెంకటేశ్వర్లు, నబీ, కున్సోత్ ధర్మ, దొడ్డా లక్ష్మీనారాయణ, పిట్టల అర్జున్, గంగా, పద్మ, డి.వీరన్న, లక్ష్మీ, వీరభద్రం, హరికృష్ణ, సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.



# కేటీపీఎస్ ఏడో దశను సందర్శించిన జెన్కో డైరెక్టర్

పాల్వంచ అర్బన్, ఫిబ్రవరి 13 - ప్రభాతవార్త: పాల్వంచలోని కేటీపీఎస్ ఏడోదశ కర్మాగారాన్ని టీఎస్‌జెన్కో డైరెక్టర్ (థర్మల్) బి. లక్ష్మయ్య సందర్శించారు. ఏడో దశలోని కోల్‌ప్లాంట్, ట్రాల్ హోపర్, వ్యాగన్ టిప్లర్, స్టాకర్ యారునడ, యూనిట్ సైడ్ స్విచ్ యార్డు, మెయిన్ కంట్రోల్ రూమ్, సైలో సిస్టంని సందర్శించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ... సింగరేణి సంస్థ నుంచి నాణ్యమైన బొగ్గును ఇప్పించేందుకు కృషి చేస్తామని, విద్యుత్ ఉత్పత్తిలో ఇంజనీర్లు, కార్మికులు సమిష్టిగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఈ వెంకటేశ్వరరావు, ఎస్ఈలు గుర్రం రాజ్‌కుమార్, శ్రీనివాసరావు, శేఖర్, హరిలాల్, శ్రీనివాసరావు, హరిబాబు, వై.వెంకటేశ్వర్లు, బి.రవి, జి.శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం డీఎస్పీగా రమణమూర్తి

**- పాల్వంచ డీఎస్పీగా ఆదినారాయణ**

కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 13 - ప్రభాతవార్త:





పోలీస్‌శాఖలో పనిచేస్తున్న డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (సివిల్) అధికారులను బదిలీ చేస్తూ రాష్ట్ర డీజీపీ రవిగుప్తా ఐపీఎస్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో భాగంగా కొత్తగూడెం డీఎస్పీగా విధులు నిర్వహిస్తున్న అబ్దుల్ రెహమాన్‌ను వరంగల్ జిల్లా మామ్నూర్ ఏసీపీగా బదిలీ చేశారు. ఇల్లెందు ఎస్‌డీపీవోగా విధులు నిర్వహిస్తున్న రమణమూర్తిని కొత్తగూడెం డీఎస్పీగా బదిలీపై నియమించారు. పాల్వంచ ఎస్‌డీపీవో వెంకటేష్‌ను హైదరాబాద్‌కు బదిలీ చేశారు. అదే విధంగా హైదరాబాద్ సిటీ ఏసీపీగా పనిచేసునతన్న ఆదినారాయణను పాల్వంచ డీఎస్పీగా నియమిస్తూ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.



# బొగ్గు ఉత్పత్తికి నిర్దిష్టమైన ప్రణాళికలు తయారు చేయాలి

**-సమిష్టి కృషితో లక్ష్యాలు సాధించాలి**

**-సింగరేణి డైరెక్టర్(పిపి) జి.వెంకటేశ్వర్‌రెడ్డి**

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 13 : భవిష్యత్తు అవసరాలు దృష్టిలో ఉంచుకుని బొగ్గు ఉత్పత్తికి నిర్దిష్టమైన ప్రణాళికలు రూపొందించుకోవాలని సింగరేణి సంస్థ డైరెక్టర్(పిపి) జి.వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు ఏరియాలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా తొలుత ఆయన కేపీయూజీ మైన్ సందర్శించి కంటిన్యూస్ మైనర్ యంత్రం ద్వారా జరుగుతున్న బొగ్గు ఉత్పత్తి ప్రక్రియపై ఏరియా అధికారులు, కాంట్రాక్టర్‌తో చర్చించారు. అనంతరం పీకేఓసీ-2, పీకేఓసీ-4 గనులు సందర్శించి వ్యూ ప్యాయింట్ ద్వారా క్వారీలో జరుగుతున్న బొగ్గు ఉత్పత్తి, యంత్రాల ద్వారా జరుగుతున్న బొగ్గు లోడింగ్ ప్రక్రియ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తి ప్రక్రియలో పూర్తి స్థాయిలో రక్షణ పాటిస్తూ నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి చేయాలన్నారు. ఏరియాకు నిర్దేశించిన బొగ్గు, ఓబీ ఉత్పత్తి లక్ష్యాలను సమిష్టి కృషితో సాధించాలన్నారు. పని గంటలు పెంచుకుని మ్యాన్ పవర్, యాంత్రిక శక్తి పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలన్నారు. ఏరియా నుండి బీటీపీఎస్‌తో పాటు ఇతర పరిశ్రమల వినియోగదారులకు నిరాటంకంగా నాణ్యమైన బొగ్గు సరఫరా అయ్యేలా ఏరియా అధికారులు నిరంతరం పర్య వేక్షించాలన్నారు. బొగ్గు ఉత్పత్తి రవాణలో సరికొత్త రికా ర్డులు సృష్టించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా జీఎం దుర్గం రామచందర్, ఎస్వోటూ జీఎం ఈసం కృష్ణయ్య, ఏరియా అధికారులు ఎం.నర్సి రెడ్డి, లక్ష్మీపతిగౌడ్, టి.వీరభద్రరావు, శ్రీనివాసచారి, రాంబాబు, వీరభద్రుడు, రాజేశ్వరరావు, రవీందర్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఏకకాలంలో రుణమాఫీకి కసరత్తు

**- రు. 2లక్షల వరకు వర్తింపు**

**- త్వరలో రైతులకు తీపికబురు**



రఘునాథపాలెం ప్రభాతవార్త, ఫిబ్రవరి 13: ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన హామీ మేరకు అధికారంలోకి వస్తే రైతులకు రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ ఆరు గ్యారంటీల అమల్లో భాగంగా ఏకకాలంలో ఎన్ని అడ్డంకులు అవరోధాలు ఎదురైనా రుణమాఫీ చేయడానికి ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి త్వరలో రైతులకు తీపికబురు అందించా లనే లక్ష్యంతో రు.2లక్షల వరకు రుణమాఫీ దిశగా అడుగులు వేస్తుంది. బ్యాంకుల్లో రైతుల అప్పుల వివరాలు సేకరిస్తు పూర్తి సమాచారం నివేదిక రూపంలో అధికారికంగా అందిన వెంటనే రుణమాఫీ ప్రక్రియ కార్యరూపం దాల్చనుంది. రైతులు తీసుకున్న పంటరుణాల అంచనావ్యయం లెక్కించి రు.2లక్షల లోపు మొత్తాన్ని రైతులకు రుణమాఫీ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నామని ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన విడుదల చేసే అవకాశం వుంది. దీనిలో భాగంగా రైతులు చెల్లించాల్సిన రుణభారాన్ని ప్రభుత్వమే చెల్లించేవిధంగా బ్యాంకులకు గ్యారంటీ హామీ ప్రకటిస్తు ప్రణాళికలు రూపొం దిస్తుంది. ప్రభుత్వం విధి విధానాలు మార్గ దర్శకాలు రూపొం దిస్తున్న నేపథ్యంలో బ్యాంకర్లకు ఇచ్చిన హామీకి కట్టుబడిన ఎడల ఒకేసారి ఆర్థిక భారం పడకుండా ఆర్థిక నిపుణుల ద్వారా అంచనావేస్తుంది. వీలయిన మేరకు రుణమాఫీతో పాటు రు.3లక్షల వరకు రైతులు వడ్డీలేని రుణాలు తీసుకోవడానికి వెసులుబాటు కానుంది. రైతులు ఇప్పటివరకు చెల్లిస్తున్న పావలావడ్డీ కూడా ప్రభుత్వం భరించాలనే లక్ష్యంతో నిర్ణయం ప్రకటిస్తే తద్వారా వడ్డీలేకుండా రైతులు రుణాలు తీసుకోడానికి మార్గం సులువవుతుందని బ్యాంకర్లు, ప్రభుత్వం సమన్వయంతో కొలిక్కి వచ్చిన అనంతరం స్పష్టమైన ప్రకటన విడుదలయ్యే అవకాశం వుంది.

# సింగరేణి అధికారిపై అసభ్యకర పోస్టులు పెట్టిన ఉద్యోగిపై చర్యలు తీసుకోవాలి

**-సింగరేణి డైరెక్టర్(పిపి)కి సీఎంవోఏఐ**

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 13 సింగరేణి కాలరీస్ శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ఆర్‌పీ-1 ఇంక్లేన్ గని మేనేజర్ విజయ్‌కుమార్‌పై సామాజిక మాధ్యమం వేదికగా అసభ్యకర పోస్టులు పెట్టిన సంస్థ ఉద్యోగిపై చర్యలు తీసుకోవాలని సింగరేణి డైరెక్టర్(పిపి) జి.వెంకటేశ్వర్‌రెడ్డికి సీఎంవోఏఐ మణుగూరు ఏరియా అధికారులు వినతి పత్రం అందజేశారు. మంగళవారం మణుగూరు ఏరియాలో పర్యటించిన డైరెక్టర్‌ను కలిసిన సీఎంవోఏఐ సంఘం అధ్యక్షులు లక్ష్మీపతిగౌడ్ ఆధ్వర్యంలో సభ్యులు విజయ్‌కుమార్‌కు జరిగిన అవమానాన్ని తీవ్రంగా పరిగణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా సీఎంవోఏఐ సంఘం అధ్యక్షులు కోడి కృష్ణమూర్తి, ఎం.నర్సి రెడ్డి, దండమూడి రాంబాబు, దావులూరి శ్రీనివాస్, చిట్టా శ్రీనివాస్, రాజేశ్వర్‌రావు, శ్రీనివాసచారి, కృష్ణయ్య, మదార్‌సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ కరాటేలో బంగారు పతకాలు గెలుపొందిన జిల్లా క్రీడాకారులు

కొత్తగూడెం స్పోర్ట్స్, ఫిబ్రవరి 13 - ప్రభాతవార్త: ఇటీవల హైదరాబాద్ సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన 3వ అంతర్జాతీయ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో జిల్లాకు చెందిన నలుగురు క్రీడాకారులు పలు కేటగిరి బాలబాలికలు కటాస్ విభాగంలో పాల్గొని



అంతర్జాతీయ స్థాయి కరాటే క్రీడాకారులతో తలపడి అత్యంత ప్రతిభ కనపర్చారు. కే. లిఖిత్‌వరణ్ బంగారు పతకం, గ్లోరీ ప్రశంసనత బంగారు పతకం, సీహెచ్ అజయ్, విజయ్‌లు కాంస్య పతకాలను గెలుపొందారు. వీరు గతంలో కూడా పలు రాష్ట్ర, జాతీయ స్థాయి కరాటే పోటీల్లో పాల్గొని అనేక పతకాలు, బహుమతులు గెలుపొందారు. అంతర్జాతీయ పోటీల్లో పతకాలు గెలుపొందిన క్రీడాకారులను, మాజీ అంతర్జాతీయ కరాటే క్రీడాకారుడు పెద్దపాటి కాశీహుస్సేన్, కుంగ్‌ఫూ కరాటే అకాడమీ కోచ్, సెక్రటరీ నిహారిక, జిల్లా మార్షల్ ఆర్ట్స్ సంఘాల ప్రతినిధులు, జిల్లా క్రీడాసంఘాల ప్రతినిధులు, కోచ్‌లు, సీనియర్ నాయకులు అభినందించారు.

## రేపు జాబ్ మేళా

ఖమ్మం,ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :

ఖమ్మం జిల్లాలోని నిరుద్యోగ యువకులకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఉపాధి కల్పన అధికారి కొండపల్లి శ్రీరామ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్పందన స్ఫూర్తి ఫైనాన్స్ లిమిటెడ్, ఉపాధి కల్పన శాఖ ఆధ్వర్యంలో వైరా, కల్లూరు , బోనకల్లు, మధిర ప్రాంతాల్లో బ్రాంచ్ మేనేజర్, లోన్ ఆఫీసర్ పోస్టులకు గాను ఖాళీగా ఉన్న 100పోస్టులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 15న జాబ్ మేళా, ప్రభుత్వ ఐటీఐ కళాశాల టేకులపల్లి ఖమ్మంలో నిర్వహించబడుతుంది. కావున ఈ సదావకాశాన్ని 19నుండి 35 సంవత్సరాలు గల నిరుద్యోగ యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పన శాఖ ధికారి కొండపల్లి శ్రీరామ్ తెలిపారు. రూ. 14 నుండి రూ. 30వేల వరకు వేతనం ఉంటుందని ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవాలని కోరారు. ఉదయం 10గంటల నుంచి అభ్యర్థులు తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

## 16న జరిగే పారిశ్రామిక గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయండి

**-ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి జి.రామయ్య పిలుపు**

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలు నిరసిస్తూ ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను అసంఘటిత కార్మిక వర్గం తమ విధులను బహిష్కరించి సమ్మెలో పాల్గొనాలని జి.రామయ్య పిలుపునిచ్చారు. మంగళవారం ఖమ్మంలో బైపాస్ రోడ్‌లో జరిగిన సమ్మె జనరల్ బాడీలో జి.రామయ్య మాట్లాడుతూ.. బీజేపీ అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు పూర్తయిన రైతాంగం కార్మిక వర్గం సమస్యలను పరిష్కరించలేదని భారతి వెలిగిపోతుందని చెప్పటం తప్ప వారి చేసింది ఏమీ లేదని వారు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు నాయకులు జె.రాంబాబు, లచ్చయ్య పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఓటరు దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలి

**అదనపు కలెక్టర్ డి మధుసూదన్‌నాయక్**

ఖమ్మం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :



ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ డి మధుసూదన్ నాయక్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్, ఆర్డీవోలు, తహశీల్దార్లతో ఎమ్మెల్సీ ఓటరు నమోదు రెవిన్యూ సంబంధ అంశాలను టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఎమ్మెల్సీ ఓటరు నమోదు దరఖాస్తులు బీఎల్‌వో, ఏఈఆర్‌వోల లాగిన్ నుండి వెంటనే పరిష్కరించాలన్నారు. మండలాల్లో స్లాట్ పెండింగులో లేకుండా చూడాలన్నారు. బల్క్ సమస్యలు , డొంక రహదారులు, పెండింగ్ కోర్టు కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వివిధ ప్రాజెక్టుల భూ సేకరణ, రెవిన్యూ సమస్యల పరిష్కారం త్వరితగతిన చేపట్టాలన్నారు. ఇకేవైసీ ప్రక్రియ 100శాతం పూర్తికి చర్యలు తీసుకోవాలన్నారు.

## జేఈఈ మెయిన్స్ ఫలితాలలో సాహితి కళాశాల ప్రభంజనం

ఖమ్మం విద్యా విభాగం,ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :



జేఈఈ మెయిన్స్ ఫలితాలలో ఖమ్మం నగరంలోని సాహితి జూనియర్ కళాశాలకు చెందిన విసాయి ప్రశాంతి97.01 పర్సంటేజ్‌తో కళాశాలకు మంచి పేరు ప్రఖ్యాతులు సాధించి పెట్టారు. వరస విజయాలతో సాహితి జూనియర్ కళాశాల ప్రభంజనం సృష్టిస్తూ వస్తుంది. ఉత్తమ ప్రతిభ కనబరిచిన సాయి ప్రశాంతిని కళాశాల సెక్రటరీ శ్రీనివాసరావు, చైర్మన్ నాగేశ్వరరావు, ప్రిన్సిపల్ వెంకన్న, డైరెక్టర్ తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం త్రివేణి పాఠశాల విద్యార్థులకు రాష్ట్ర స్థాయి ర్యాంకులు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:



భద్రాచలం త్రివేణి పాఠశాలలో చదువుతున్న లోహిత్ కుషాల్ పదవ తరగతి, చరణ్ నాయక్ ఎనిమిదో తరగతి విద్యార్థులు ఆరెంజ్ గ్లోబల్ ఒలంపియాడ్ స్టేట్ లెవెల్ కాంపిటీషన్‌లో ప్రథమ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ జంగాల మంజుల విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. త్రివేణి పాఠశాల విద్యార్థులు పాఠశాలలో జరిగే పోటీలలోనే కాకుండా జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి పోటీలలో బహుమతులు సాధిస్తున్నందుకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏవో బాబురావు, వైస్ ప్రిన్సిపాల్ విమలాదేవి, అకాడమిక్ ఇన్చార్జి నరేష్, క్యాంపస్ ఇంచార్జ్ సందీప్, విద్యార్థులను అభినందించడం జరిగింది.

## జేఈఈ మెయిన్ ఫలితాలలో రెజొనెన్స్ విజయభేరి



**జాతీయ స్థాయిలో రెజొనెన్స్ విద్యార్థుల ప్రభంజనం**

ఖమ్మం విద్యావిభాగం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :

దేశవ్యాప్తంగా నిర్వహించిన జేఈఈ మెయిన్స్ 2024 ఫలితాలలో రెజొనెన్స్ కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచి తమ ఆధిక్యాన్ని చాటుకున్నారు. పరీక్షా విధానం మారినప్పటికి రెజొనెన్స్ విద్యార్థులు జాతీయ స్థాయిలో అత్యుత్తమ్మ పర్సంటేజ్ సాధించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ఆర్వీ నాగేంద్రకుమార్, కొండా శ్రీధర్‌రావులు మాట్లాడుతూ... ఇంతటి ఘన విజయం సాధించడానికి పటిష్టమైన ప్రణాళిక అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం బోధనానుభవం కలిగిన మెనేజ్‌మెంట్ ఈ విజయానికి కారణమని తెలియజేస్తూ ఇంటర్‌తో పాటు ఐఐటీ, నీట్, ఎంసెట్ వంటి అన్ని జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షలకు తగు శిక్షణనివ్వడం ద్వారా ఇంతటి అద్భుత ఫలితాలు సాధించామని తెలిపారు. సాధారణ విద్యార్థులతో సైతం అత్యుత్తమ ఫలితాలు సాధించామన్నారు. స్కూల్ స్థాయిలో ఐఐటీ ఫౌండేషన్ కలిగిన విద్యార్థులతో పాటే, ఇతర విద్యార్థులకు కూడా మంచి పర్సంటేజ్ సాధించామని వారు తెలిపారు. ఈ సందర్భంగా బి కిరణ్‌కుమార్‌రెడ్డి 99.190, ఎం రాకేష్‌సుశాంత్ 98,78, ఎమ్ సాయి శ్రీహర్ష 97.79, ఎం వెంకట్ 96.92 వంటి అత్యుత్తమ పర్సంటేజ్ లతో పాటు సుమారు 82శాతం మందిపైగా విద్యార్థులు అర్హత సాధించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ ఆర్వీ నాగేంద్రకుమార్, కొండా శ్రీధర్‌రావు, ప్రిన్సిపల్ సతీష్, భాస్కర్‌రెడ్డి, అధ్యాపకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.






## ఆటోమొబైల్ బజాజ్ డివిజన్ బంపర్ విజేతలు

ప్రభాతవార్త ఖమ్మం, ఫిబ్రవరి 13:

ఖమ్మం నగరంలోని వెంకటరమణ ఆటోమొబైల్ శ్రీ వీలర్ బజాజ్ డివిజన్ షోరూం నందు నిర్వహించిన డ్రాలో విజేతగా ఖమ్మం వాసి మహ్మద్ జలీల్‌పాషా నిలిచారు. దసరా, దీపావళి పండుగ అమ్మకాలకు సంబంధించి ఈ షోరూం నందు మంగళవారం తీసిన డ్రాలో సుమారు 2లక్షల విలువైన వస్తువులు బంపర్ డ్రాలను చేజిక్కించుకున్నారు. ప్రథమ బహుమతిగా బజాజ్ పాసింజర్ సియంజి కొనుకోలు చేసిన జలీల్‌పాషాకు రు.90వేల విలువ చేసే బజాజ్ ప్లాటినా టు వీలర్ వాహనం కైవసం చేసుకున్నారు. తొలివిజేత పాషాను ఆటోమొబైల్ యండి వంకాయలపాటి రాజేంద్రప్రసాద్ అభినందించారు. ఈ సందర్భంగా యండి మాట్లాడుతూ ఖమ్మం డివిజన్‌లో తొంభైశాతం షేర్‌మార్కెట్‌తో బజాజ్ శ్రీ వీలర్ ముందువరుసలో ఉందని బజాజ్ సియన్‌జి ఆటో ఒకకేజీనకు సుమారు 50 కిలోమీటర్ల మైలేజి వస్తుందని వివరించారు. గత 30 ఏళ్లుగా ఆటో మొబైల్స్ రంగంలో ఆదరిస్తున్న వినియోగదారులకు రాబోవు రోజుల్లో ఖమ్మంలో రెండవ విశాలమైన వర్క్‌షాపును ప్రారంభిస్తున్నామని తెలిపారు. ప్రతి కస్టమర్ కొరకు రు.2లక్షల వరకు ఇలాంటి లక్కీ డ్రాలు అందించడం జరుగుతుందని రెండవ బహుమతి కారేపల్లికి చెందిన పూనెం భద్రయ్య, మూడవ బహుమతి వెంకటాపురం వాసి మాటూరి వెంకటేశ్వర్లుకు దక్కడం పట్ల అభినందనలు తెలిపారు.

## జిల్లా సహకార అధికారిణి విజయకుమారి బదిలీ

**- నూతన డిసివోగా మురళీధర్‌రావు**

ప్రభాతవార్త ఖమ్మం, ఫిబ్రవరి 13:



రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం జరిగిన జిల్లా సహకారశాఖ అధికారులను బదిలీ చేస్తూ ఎపిసి అండ్ సెక్రటరీ యం. రఘునందనరావు ఉత్తర్వులు జారీ చేశారు. ఏళ్ల తరబడి బదిలీకి నోచుకోని వారి వివరాలను సేకరించి మొత్తం 10 మందికి స్థానచలనం కలిగింది. దీర్ఘకాలంగా ఖమ్మం జిల్లా సహకార అధికారిణిగా విధులు నిర్వహిస్తున్న ఎ.విజయకుమారిని కరీంనగర్ కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఓయస్‌డి గా నియమించారు కాళోజీ నారాయణరావు వరంగల్ హెల్త్ అండ్ సైన్స్ యూనివర్సిటిలో రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్న వి.మురళీధర్‌రావును ఖమ్మంజిల్లా సహకార శాఖ అధికారిగా నియమిస్తు రఘునందనరావు జారీచేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.




# 16న సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలి

**-మణుగూరు అఖిల పక్ష పార్టీల, కార్మిక సంఘాల నాయకులు**

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 13 :*

ఈ నెల 16న దేశ వ్యాప్తంగా కార్మిక సంఘాల జేఏసీ తలపెట్టిన సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని మణుగూరు మండల అఖిల పక్ష పార్టీలు, కార్మిక సంఘాల నాయకులు పిలుపు ఇచ్చారు. మంగళవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో సార్వత్రిక సమ్మెను పురస్కరించుకుని సమ్మె విజయవంతంగానికి చేపట్టాల్సిన కార్యచరణపై అఖిల పక్ష పార్టీల, కార్మిక సంఘాల సమావేశం నిర్వహించారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అవలంభిస్తున్న



కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో అఖిల పక్ష పార్టీల, కార్మిక సంఘాల నాయకులు బొల్లోజు అయోధ్యచారి, ఆర్.లక్ష్మీనారాయణ, వెలగపల్లి జాన్, ఎం.నాగేశ్వరరావు, శివశంకర్, నాగేశ్వరరావు, జానయ్య, దుర్గ్యాల సుధాకర్, బిక్షం, వెంకటేశ్వర్లు, వీరయ్య, కుటుంబరావు, రవి, సీతారాములు, వీరభద్రం, రాజు తదితరులు పాల్గొన్నారు.

## లెప్రసీపై అవగాహన

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 13 :*



మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మంగళవారం బాపూజీనగర్‌లో లెప్రసీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ నెల 19 వరకు విటమిన్-ఏ కాంఫెనింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివకుమార్, వైద్య సిబ్బంది రాంప్రసాద్, రవి, విజయ, సరస్వతీ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త రేషన్ కార్డు సత్వరమే విడుదల చేయాలి

**-మణుగూరు తహసీల్దార్‌కు సామాజిక కార్యకర్త రవి వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 13 :*



కొత్త రేషన్ కార్డులు లేక అనేక మంది నిరుపేదలు సంక్షేమ పథకాలకు దూరం అవుతున్నారని వెంటనే కొత్త రేషన్ కార్డులు విడుదల చేయాలని కోరుతూ మణుగూరు తహసీల్ధార్ రాఘవరెడ్డికి మంగళవారం సామాజిక కార్యకర్త కర్నే రవి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు.

## బీజేపీ జిల్లా కార్యదర్శిగా ముత్యాల వెంకటేశ్వరరావు

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 13 :*



భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శిగా ముత్యాల వెంకటేశ్వర రావును నియమించారు. ఈ మేరకు మంగళవారం ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు కేవీ రంగా కిరణ్ నియామక పత్రం ఆయనకు అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రకాలుగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, తనపై నమ్మకంతో జిల్లా కార్యదర్శిగా నియమించినందుకు పార్టీ నాయకులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## గుడి నిర్మాణానికి విరాళం

*అశ్వాపురం, ప్రభాతవార్త, ఫిబ్రవరి 13 :*



అశ్వాపురం మండల పరిధిలోని మెండికుంట గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీసీతారామ చంద్రస్వామి ఆలయానికి జ్యోతిష్య వాస్తుశాస్త్ర పండితులు పదిరావూరి శ్రీనివా సచారి రూ.50,116 విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు విరాళ దాతను ప్రత్యేకంగా అభినందించారు.

## 16న ఇంటర్ ప్రాక్టికల్స్

**-ప్రిన్సిపాల్ ఎన్.సత్యప్రకాష్**

*అశ్వాపురం, ప్రభాతవార్త, ఫిబ్రవరి 13 :*



ఇంటర్ మొదటి సంవత్సరంలో భాగంగా 2023-24 విద్యాసంవత్సరానికి గాను ఈ నెల 16 తేదీ నుండి ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు అశ్వాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 16న ఉదయం 10 గంటలకు ఇంగ్లీష్ ప్రాక్టికల్, ఈ నెల 19న ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఎన్విరాన్‌మెంటల్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి సంవత్సరం ఫీజు చెల్లించిన ప్రతి విద్యార్థి ఈ పరీక్షకు తప్పనిసరిగా హాజరు కావాలని లేని యెడల వార్షిక పరీక్ష ఫలితాల్లో గైర్హాజరైన విద్యార్థులను ఫేయిల్ అయినట్లుగా ప్రకటించడం జరుగుతుందని అన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

*అశ్వాపురం, ప్రభాతవార్త, ఫిబ్రవరి 13 :*



అశ్వాపురం మండలం మల్లెలమడుగు గ్రామంలో అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన పాదాల సత్యనారాయణ కుటుంబానికి మున్నూరుకాపు సంఘం రూ.7,116 వితరణగా అందజేసింది. కుటుంబ ఖర్చుల నిమిత్తం ఆర్థికంగా నిరుపేద కుటుంబంగా ఉన్న సత్యనారాయణ కుటుంబ సభ్యులకు మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కమటం వెంకటేశ్వరరావు వితరణ అందజేయడంతోపాటు వారి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు సుంకరి సురేందర్, ఆవుల రవి, కమటం సురేష్, రాఘవ్, పర్వతనేని నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో వివేక్‌రామ్‌కు ఘన సన్మానం

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*

మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవోగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న వివేక్‌రామ్‌ను మండల కేంద్రంలోని మండల పరిషత్‌కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. ఎంపీడీవోగా రెండున్నర సంవత్సరాల కాలంలో అధికారులతో, ప్రజాప్రతినిధులైన తమతోను సమన్వయంతో పని చేశారని కొనియాడారు. ప్రతి శాఖను సమన్వయపరుస్తూ సమస్యల పరిష్కారంలో కృషి చేశారని అన్నారు. పీఆర్‌ఏఈ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ .. వ్యక్తిగతంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా మండల అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. సూపరింటెడెంట్ రవీందర్‌బాబు మాట్లాడుతూ .. తనకు చాలా కాలం నుండి సార్‌తో పరిచయం ఉందని అన్నారు. తాను ఇక్కడికి పోస్టింగ్ వేసుకునే సమయంలో ఎంపీడీవోగా వివేక్‌రామ్ ఉన్నారని తెలిసి ఇక్కడికి మార్పించుకున్నానని, కింది స్థాయి అధికారుల పట్ల సహృదయంతో ఉంటారని అన్నారు. ఎంపీ సునీల్‌శర్మ మాట్లాడుతూ .. తనపై అధికారి అయిన తనతో అత్యంత ఆప్తులుగా వ్యవహరిస్తూ ప్రతి పనిలోను సమన్వయం చేసుకుంటూ సహకరించారని అన్నారు. యూడీసీ రఘు మాట్లాడుతూ .. మండల అభివృద్ధి అధికారిగా కొంతమందికే మంచి పేరు ఉంటుందని వారిలో వివేక్‌రామ్ ఒకరని కొనియాడారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, ఈజీఎస్ సిబ్బంది పలువురు కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్ మాట్లాడుతూ .. ఒక అధికారిగా కాకుండా ఆత్మీయ బంధువుగ తమకు సహకరించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో, ఎకంపీడీవో కార్యాలయ సిబ్బంది, కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది, కంప్యూటర్ ఆపరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.



# భద్రాచలం దేవస్థానం ఈవో రమాదేవి బదిలీని వెంటనే నిలిపివేయాలి

**-భద్రాచలం పట్టణంలో నిరసన వ్యక్తం చేసిన స్థానిక వాస్తవ్యులు, రామ భక్తులు**

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:*


భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం కార్య నిర్వహణ అధికారిగా విధులు నిర్వహిస్తున్న ఎల్.రమాదేవి బదిలీ ఉత్తర్వులు తక్షణమే నిలుపుదల చేయాలని, రమాదేవిని ఇక్కడే కొనసాగించాలని, భద్రాచలం దేవస్థానం అభివృద్ధికి ప్రభుత్వం స్పెషల్ జీవో తీసుకువచ్చి రమాదేవిని కార్యనిర్వహణ అధికారిగా



కొనసాగించాలని స్థానిక అంబేద్కర్ సెంటర్ భద్రాచలం పట్టణ వాస్తవ్యులు, రామభక్తులు ప్లకార్డులు చేతబట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భద్రాచలం దేవస్థానం ఈవోగా బాధ్యతలు చేపట్టిన తర్వాత నుండి దేవస్థానం ఆదాయ మార్గాలు పెంచడం కొరకు విశేష కృషి చేశారని, రామ భక్తులకు యాత్రికులకు సకల సౌకర్యాలు కల్పించడంలో ఈవో రమాదేవి సఫలం చెందిందని, కేవలం కొంతమంది పైరవీల ద్వారా ఈవోని బదిలీ చేయడం దుర్మార్గమైన చర్యని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ వాస్తవ్యులు ఆకోజు సునీల్ కుమార్, భీమవరపు వెంకట్ రెడ్డి, రామోజు రాముడు, గాదె మాధవరెడ్డి, అజీం,కోలా రాజు, మారెడ్డి శివాజీ, ఎస్‌వీఎస్ నాయుడు, ఏడుకొండలు, బాబీ, లోకేష్, శివ, దానియేలు, ప్రదీప్, రాంరెడ్డి, శివప్రసాద్, గురవయ్య, విశ్వనాథ్, అనిల్, తిరుమలరావు, ముద్దా పిచ్చయ్య, ఎవీ రావు, దాసరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ టౌన్ సిఐగా పెండ్యాల దేవేందర్

*మహబూబాబాద్,ఫిబ్రవరి13,ప్రభాతవార్త*




మహబూబాబాద్ టౌన్ సిఐగా పెండ్యాల దేవేందర్ సోమవారం రాత్రి బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు మంగళవారం జిల్లా ఎస్పి సంగ్రామ్‌సింగ్‌జి పాటిల్‌ను మర్యాదపూర్వకంగా కలసి మొక్కను అందజేశారు. అనంతరం టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ 2012లో ఎస్సైగా విధుల్లో చేరినట్లు తెలిపారు. గతంలో డోర్నకల్ జిఆర్‌పిగా, నెల్లికుదురు ఎస్సైగా, వరంగల్ మెట్టెవాడ, మిల్స్‌కాలనీ, సంగెం తదితర పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహించానన్నారు. మెట్టెవాడలో విధులు నిర్వహిస్తున్న సమయంలో 2023 జూలై నెలలో సిఐగా పదోన్నతితో వరంగల్‌లో టాస్క్‌ఫోర్‌లో విధులు నిర్వహించానన్నారు. ప్రస్తుతం బదిలీపై మహబూబాబాద్ టౌన్ సిఐగా రావడం జరిగిందని తెలిపారు. మానుకోటలో అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపుతామన్నారు. నేరరహిత పట్టణంగా తీర్చిదిద్దడంలో తనవంతు కృషిచేస్తానన్నారు. ప్రజలందరు పోలీస్‌లకు సహకరించాలన్నారు. ఎవరికి ఏ సమస్య వచ్చినా నేరుగా పోలీస్‌స్టేషన్‌కు వచ్చి పిర్యాదు చేయాలని వెంటనే సమస్య పరిష్కారానికి కృషిచేస్తామన్నారు.

## మహబూబాబాద్ రూరల్ సిఐగా పి.శరవయ్య

*మహబూబాబాద్,ఫిబ్రవరి13,ప్రభాతవార్త*

మహబూబాబాద్ రూరల్ సిఐగా పి.శరవయ్య బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా ఎస్పి సంగ్రామ్‌సింగ్‌జిపాటిల్‌ను మర్యాదపూర్వకంగా కలసి పూలమొక్కను అందజేశారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకై తనవంతు కృషిచేస్తానన్నారు.

## సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి



*మరిపెడ,ఫిబ్రవరి13,ప్రభాతవార్త*

ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ రషీద్ కార్మిక సంఘ నాయకులకు పిలుపునిచ్చారు. మంగళవారం మున్సిపాలిటి కేంద్రంలోని ఎం.ఎల్.ఎస్ పాయింట్ వద్ద సార్వత్రిక సమ్మె వాల్‌పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం అమలు చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా కార్మికసంఘాల నాయకులు, హమాలీలు, దాడ్వాయి, భవన నిర్మాణ కార్మికులు, రైతుకూలీలు, వ్యవసాయ, మున్సిపల్, ఔట్‌సోర్సింగ్, ఆశావర్కర్లు, అంగన్వాడి టీచర్లు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఐక్య పోరాటాలతోనే తమ హక్కులు సాదించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలకృష్ణ, నారాయణ, యాకయ్య, సైదులు, చందు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ప్రైవేటు వైద్యుని ఆర్థిక సహాయం

*దుగ్గొండి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త*

మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన కత్తి సూరయ్య మృతిచెందగా మృతుని కుటుంబానికి ఇదే గ్రామానికి చెందిన ప్రైవేటు వైద్యుడు పాలడుగులు సాంబయ్య రూపాయలు ఐదు వేల ఆర్థిక సహాయం అందించారు. దళిత కుటుంబానికి చెందిన సూరయ్య అనారోగ్యంతో మృతిచెందగా కడు పేదరికంలో ఉన్న ఆ కుటుంబానికి ఆసరాగా నిలిచిన సాంబయ్య తిమ్మంపేట వాస్తవ్యుడైనప్పటికి దుగ్గొండిలో ప్రైవేటు వైద్యునిగా జీవనం కొనసాగిస్తున్నాడు. తనవంతు సహకారంగా దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం అందించి సాంబయ్య తన దాతృత్వాన్ని చాటుకున్నాడు. ఆయనతో పాటు గ్రామానికి చెందిన కొలిపాక సదానందం, ఈదుల సుదన్, ఈదుల అశోక్‌లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మతతత్వ భాజపా పాలనలో జనజీవనం అతలాకుతలం



*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*

మతతత్వ భాజపా పాలనలో గతపదేళ్లలో పేద, మధ్య తరగతి ప్రజల జీవన విధానం అతలాకుతలమైందని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి దేవరకొండ శంకర్, సిపిఐ పట్టణ కార్యదర్శి బందం నాగయ్య అన్నారు. మంగళవారం జేకే ఏరియాలో ఏర్పాటు చేసిన ఫిట్ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఆర్థిక మతతత్వ విధానం వల్ల ప్రజల జీవనాధాయం పడిపోయిందని ఇటీవల ఓ కమిటీ ఇచ్చిన నివేధికలో 80కోట్ల మంది దారిద్ర్యరేఖకు దిగివను ఉన్నారని అన్నారు. పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రాయితీలు ప్రకటిస్తూ ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకునే ప్రయత్నం చేస్తుందని పేర్కొన్నారు. కార్మికులు సాధించుకున్న అనేక హక్కులను కాలరాస్తూ కార్పోరేట్ శక్తులకు అనుకూలమైన చట్టాలను చేస్తూ పబ్బం గడుపుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫలితంగా పేద, మధ్యతరగతి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని భాజపా అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 16న జరిగే గ్రామీణ, పారిశ్రామిక బంద్‌కు అన్ని వర్గాల వారు మద్దతు తెలిపి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వి.సాంబ, శ్రీనివాస్, చారి, రవిందర్, తరుణ్; వెంకన్న, ఎల్లమ్మ, గంగ, లక్ష్మన్, బాపుసింగ్, జమున, రాజేశ్వరి, సైదమ్మ, లీలా తదితరులు పాల్గొన్నారు.

## జల సాధన హక్కుల కోసం నల్గొండ తరలివెళ్లిన బీఆర్ఎస్ శ్రేణులు



*సత్తుపల్లి,ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:*

కృష్ణానది జలాలపై తెలంగాణ హక్కులు కాపాడుకోవడం కోసం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నల్గొండలో తలపెట్టిన బహిరంగ సభకు సత్తుపల్లి నియోజకవర్గం నుండి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య



ఆధ్వర్యంలో మంగళవారం తరలి వెళ్లారు. సత్తుపల్లి, వేంసూరు,పెనుబల్లి, కల్లూరు మండలాల నుండి కార్లలో,బస్సులలో తల్లాడ వరకు వాహనాలు ర్యాలీగా వెళ్లగా, మంగళవారం ఉదయం మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య జెండా ఊపి ఈ ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీలో అగ్ర భాగాన మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహష్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, బీఆర్ఎస్ మండల యూత్ అద్యక్షులు వల్లభనేని వపణ్, టౌన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్ఎస్ రఫి, మల్లూరు అంకం రాజు, కౌన్సిలర్లు మట్టా ప్రసాద్, షేక్ చాంద్‌పాషా, డిసిసిబి డైరెక్టర్ చల్లగుళ్ల కృష్ణయ్య, మోదుగు పుల్లారావు, బీఆర్ఎస్ నాయకులు దొడ్డా శంకర్‌రావు, కాలినేని వెంకటేశ్వరరావు, తుమ్మూరు దామోదర్‌రెడ్డి, నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు నల్గొండ సభకు తరలివెల్లారు.




## అరుణగుప్తపై దాడికి పాల్పడవారిని కఠినంగా శిక్షించాలి



*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*

అచ్చంపేట మార్కెట్ కమిటీ చైర్మెన్ అరుణగుప్తపై దాడికి పాల్పడవారిని, ప్రేరేపించిన వారిని వెంటనే శిక్షించాలని ఇల్లెందు ఆర్యవైశ్య సంగం పట్టణ అధ్యక్షుడు ఆర్వపల్లి రాధాకృష్ణ, వాసవి క్లబ్ అధ్యక్షుడు పుల్లూరి సతీశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం వారు మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్లో తప్పుచేసిందొకరైతే రాజకీయ కక్షల నేపథ్యంలో మహిళపై దాడికి పాల్పడటం సిగ్గుచేటని అన్నారు. మార్కెట్లో జరుగుతున్న అవకతవకలపై నిజనిర్ధారణ కమిటీని వేసి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. మహిళలకు ఎంతో గౌరవమిచ్చే మన సమాజంలో ఇటువంటి దాడులు జరగడం సరికాదని ఇటువంటి సంఘటనలను పునరావృతం కాకుండా దాడికి పాల్పడ్డవారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఆర్యవైశ్యులు సమాజానికి ఎంతో సేవచేస్తున్నారని అటువంటి వారిపైకక్ష పూరితంగా దాడులకు పాల్పడితే సహించేది లేదని స్పష్టం చేశారు. వ్యామసాని జనర్దాన్, తాటిపల్లి సుబ్బారావు, యెలుగూరి మధు, సైఫా రాజశేఖర్, చందా చక్రధర్, కండే రమేశ్, గందే సరేశ్, రామిది శంకర్, మేడా రాకేశ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న పది ఎఫ్-ఎ రికార్డుల తనిఖీ



*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*

పదో తరగతి ఇంటర్నల్ మార్కులకు సంబందించిన ఎఫ్-ఎ రికార్డుల తనిఖీలు కొనసాగుతున్నాయి. గత కొద్ది రోజులుగా మండలంలోని ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలల్లో రెండు ప్రత్యేక మానిటరింగ్ టీంలు క్షణ్ణంగా రికార్డులను పరిశీలిస్తున్నారు. సబ్జెక్టులకు సంబందించిన ఉపాధ్యాయులు రికార్డులను పరిశీలించడంతో పాటు రికార్డులలో ఎఫ్-ఎ పరీక్షల మార్కులను, ప్రాజెక్టుకు కేటాయించిన మార్కులను ఒక్కొక్కటిగా పరిశీలిస్తున్నారు. మానటరింగ్ అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎవైనా తప్పిదాలు చేస్తే వాటికి సంబందించి సలహాలు సూచనలు ఇస్తున్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



*మహబూబాబాద్ రూరల్,ఫిబ్రవరి13,ప్రభాతవార్త*

మండలంలోని కంబాలపల్లి ప్రాథమిక పాఠశాలలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఛాత్రోపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు బోధించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా ఎం.సాయిదీప్తి, ఎంఈవోగా సిద్దు, ఉపాధ్యాయులుగా సాన్విత, తేజశ్రీ, సృజన, అభిరామ్, అఖిలేష్‌యాదవ్, శివసిద్దార్థ, రవళి, త్రివేణి, మధుప్రియలు వ్యవహరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.లక్ష్మి, ఉపాధ్యాయ బృందం యస్.అంజయ్య, జి.శ్రీనివాస్, పి.రవికుమార్, వి.లక్ష్మి, రాధిక, ఆఫీస్ సబార్డినేట్ కవిత తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత విద్యుత్ పథకం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు



మహబూబాబాద్ నెహ్రూసెంటర్,ఫిబ్రవరి13,ప్రభాతవార్త

రాష్ట్రప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటిలలో భాగంగా ఉచిత విద్యుత్ పథకానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకులు, జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్‌రామరాజు అన్నారు. సోమవారం రాత్రి విద్యుత్ అధికారులు ఇంటింటి సర్వే చేస్తున్న నేపథ్యంలో స్థానిక బిసి కాలనీలో మహిళలు శంతన్‌రామరాజు, మేనకల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం మాట ఇచ్చినట్టుగానే ఉచిత విద్యుత్ పథకం అమలుకు ప్రణాళికలు రూపొందించడం హర్షణీయం అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం 80వేల కోట్ల అప్పులు చేసి విద్యుత్ సంస్థలను దివాళా అంచున నిలిపి ప్రజలపై అధికభారం మోపిందన్నారు. రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్‌తో ఇందిరమ్మ రాజ్యానికి పునాది పడిందని అన్నారు. రాబోయే ఎమ్మెల్సీ, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ ఆధ్వర్యంలో ప్రజలందరి సహకారంతో మానుకోట సర్వతోముఖాభివృద్ధి సాధిస్తుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు వంగాల సోమనర్సయ్యాచారి, వాంకుడోతు సురేష్, శ్రీపాల్‌రెడ్డి, ఖలీల్, శ్యామల్‌రావు, అజారుద్దిన్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రతకు బాధ్యతాయుతంగా పనిచేస్తాం: సిఐ

నర్సంపేట, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరి భద్రతే ధ్యేయంగా విధులు నిర్వహిస్తామని అందుకు పోలీసులకు ప్రజల సహకారం అవసరమని స్థానిక సిఐ రమణమూర్తి అన్నారు. మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసులకు పడుతున్న శ్రమలో ప్రజలు భాగస్వాములు కావాలని అన్నారు. అందరి సహకారంతో నర్సంపేటలో శాంతిభద్రతలను కాపాడేందుకు కృషి చేస్తామని ఎలాంటి పైరవీలు లేకుండా ప్రతి ఒక్కరు ధైర్యంగా పోలీస్టేషన్‌కు వచ్చి ఫిర్యాదులు చేయవచ్చన్నారు. ముఖ్యంగా మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రత్యేక శ్రద్దపెడుతామని అన్నారు. ఆయనతో పాటు ఎస్ఐ రాజు ఉన్నారు.

# ఆర్యవైశ్య మహిళపై దాడి హేయమైన చర్య



మహబూబాబాద్,ఫిబ్రవరి13,ప్రభాతవార్త

రాష్ట్రంలోని అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్యవైశ్య మహిళ అరుణపై దాడి హేయమైన చర్య అని ఆర్యవైశ్య మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు నాళ్ల లక్ష్మినర్సింహరావు అన్నారు. మంగళవారం స్థానిక వాసవి ఆలయ ప్రాంగాణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం సిద్దించి 75సంవత్సరాలు దాటినా ఇంకా మహిళలపై దాడులు ఆగలేదన్నారు. మార్కెట్‌లో లోటుపాట్లు ఉంటే సంబందిత అధికారికి పిర్యాదు చేయాలి గాని ఆర్యవైశ్య మహిళ, మార్కెట్ చైర్మన్ అరుణపై దాడి చేయడం సరైంది కాదన్నారు. ఆర్యవైశ్యులు అంటేనే సేవకు మారుపేరని అలాంటివారిపై దాడి జరుగడం సిగ్గుచేటు అన్నారు. పోలీస్ అధికారులు వెంటనే స్పందించి దాడికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రతాపని పాండురంగయ్య, మండల అధ్యక్షుడు భువనగిరి గిరిధర్‌గుప్తా, కొండ్లె సూరయ్య, నాళ్ల వీరన్న, జంగాల సదాశివుడు, మాశెట్టి రవికుమార్,బోనగిరి ప్రసాద్, రాజేష్, సోమన్న, రమేష్, కిరణ్, మురళి, రమణ, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# మతనోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలి

## -సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ అబ్బాస్




నర్సంపేట, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త

బిజెపి అవలంభిస్తున్న మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్ అన్నారు. సిపిఎం నర్సంపేట నియోజకవర్గం ముఖ్య నాయకులు స్టడీ సర్కిల్ సమావేశం జిల్లా కార్యదర్శి సభ్యులు ఈసంపెల్లి బాబు అధ్యక్షతన నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైనా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్ మాట్లాడుతూ దేశంలో బిజెపి అధికారంలోకి 9 సంవత్సరాలు గడుస్తున్నప్పటికి ప్రజా సమస్యలను విస్మరిస్తూ ఈ దేశంలో ప్రజలు నిర్మించుకున్నటువంటి ప్రభుత్వరంగ సంస్థలైన ఎల్ఐసి, బ్యాంకింగ్ బిఎస్ఎన్ఎల్, విమానయాన, రైల్వే, బొగ్గు ఉత్పత్తి చేసే సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు అప్పనంగా అప్పజెప్పడం కోసం ప్రైవేటు కరణ చేయడానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పూనుకుందని అందులో భాగంగానే ప్రభుత్వ రంగ సంస్థలను మొత్తంగా కారుచౌకగా ఆధాని కంపెనీకి అప్పజెప్తోందని అలాగే దేశంలో మతాన్ని కేంద్రం చేసుకొని మత విద్వేషాలను రగిలిస్తూ తన పరిపాలన కొనసాగించుకోవడం కోసం మతకలహాలను సృష్టిస్తుందని అందులో భాగంగానే ఈ మధ్యకాలంలో మణిపూర్‌లో మనం చూశామని రాభోయే రోజుల్లో బిజెపి అధికారంలోకి వస్తే దేశంలోని అన్ని రాష్ట్రాల్లో మత కలహాలు జరిగే ప్రమాదం ఉందని ఆయన అన్నారు. రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువస్తూ రైతులను నష్టం చేసే విధంగా ప్రయత్నం చేస్తుందని కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చిందని దేశంలోని రైతాంగం ముక్తకంఠంతో వ్యతిరించారని సుమారుగా సంవత్సరం పాటు జరిగిన ఈ పోరాటంలో 700 మంది అమాయక రైతులు బలిగొన్న చరిత్ర బిజెపికే ఉందన్నారు. ఎంతటి నీచానికైనా ఒడిగొట్టే బిజెపిని రాభోయే ఎన్నికల్లో ఓడించి బుద్ధిచెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోరబోయిన కుమారస్వామి, జిల్లా కమిటీ సబ్యులు నమండ్ల స్వామి, సిపిఎం పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్, పట్టణ నాయకులు బుర్రి అంజనేయులు, అక్కపెల్లి సుధాకర్, పెండ్యాల సారయ్య, మొగులోజు శారధ, కందికొండ రాజు, జగన్నాధం కార్తిక్, కలకోట అనిల్, వజ్జంతి విజయ, ఎండి. ఫరిదా, బిట్ర స్వప్న, లక్ష్మి, సింగారపు బాబు, నర్సింహరాములు తదితరులు పాల్గొన్నారు.




## నర్సరీలను పరిశీలించిన డ్వామా అడిషనల్ పిడి



అశ్వారావుపేట అర్బన్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:

మండలంలోని నర్సరీలను డ్వామా అడిషనల్ పిడి నల్లబోతుల రవి మంగళవారం సందర్శించారు. అశ్వారావుపేటతో పాటు మండలంలోని పేరాయిగూడెం, అల్లిగూడెం నర్సరీలను ఆయన పరిశీలించి నర్సరీలో ఇజిఎస్ ద్వారా జరుగుతున్న పనులను, మొక్కల పెంపకం వివరాలను తెలుసుకున్నారు. పంచాయతీల నర్సరీలలో పెరుగుతున్న నర్సరీలను ఎప్పటి కప్పుడు పర్యవేక్షించి కలుపుమొక్కలను ఎప్పటికప్పుడు తొలగించాలని, ఇతర జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇజిఎస్ ఎపిఓ నరేష్, ఎంపిఓ సీతారామరాజు, అశ్వారావుపేట పంచాయతీ కార్యదర్శి హరికృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ ఎం వెంకటేశ్వర్లు, టిఎ మహేష్, పంచాయతీల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మండల అధ్యక్షునిగా బండారు చంద్రశేఖర్

అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ అశ్వారావుపేట మండల అధ్యక్షునిగా బండారు చంద్రశేఖర్‌ను నియమిస్తూ బిజెపి జిల్లా అధ్యక్షులు కెవి రంగారావు నియామక ఉత్తర్వులను మంగళవారం చంద్రశేఖర్‌కు అందజేశారు. బిజెపి సిద్ధాంతం, ఆదర్శాలకు అంకితమై నీతి, నిజాయతీ, నిబద్ధతతో వ్యవహరిస్తూ మండలంలో బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు.

## ఎయిడ్స్, క్షయ వ్యాధులపై అవగాహన



అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:

మండల పరిధిలోని వినాయకపురంలో లింక్ వర్కర్స్ స్కీమ్ ఆధ్వర్యంలో ప్రజలకు ఎయిడ్స్, క్షయ వ్యాధులపై అవగాహన కల్పించారు. గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం జరిగిన ఈ అవగాహన సదస్సులో లింక్ వర్కర్ స్వప్న మాట్లాడుతూ హెచ్ఐవి అంటువ్యాధి కాదని అంటించు కునే వ్యాధి అని తెలిపారు. హెచ్ఐవి సోకిన వారు క్రమంతప్పకుండా మందులు వాడాలని ఇతర అంశాలపై అవగాహన కల్పించారు. అదే విధంగా 18 సంవత్సరాలు నిండిన ఆరోగ్యవంతులు రక్తదానం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం జ్యోతి, అంనగ్‌వాడీ కార్యకర్త శకుంతల, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశ్రామిక గ్రామీణ భారత్ బంద్‌ను విజయవంతం చేయండి...



**కారేపల్లి, ఫిబ్రవరి 13, (ప్రభాతవార్త) :** సంయుక్త కిసాన్ మోర్చా ఎస్కే ఎం పిలుపులో భాగంగా ఈ నెల 16న జరిగే భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి వై ప్రకాష్ మంగళవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా సింగరేణి మండలం పేరుపల్లి గ్రామంలో ప్రచారం నిర్వహించారు. అనంతరం జరిగిన జనరల్ బాడీ సమావేశంలో మాట్లాడుతూ... కేంద్రంలో మతోన్మాద బీజేపీ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10సంవత్సరాలు గడుస్తున్న ప్రజలకు ఇచ్చినటువంటి వాగ్దానాలను ఏ ఒక్కటి అమలు చేయలేదని విమర్శించారు. ఈ సందర్భంగా కార్మిక నిరుద్యోగ సమస్యలను పరిష్కరిస్తామని చెప్పి అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. అనంతరం నల్లధనం వెలికి తీసి ప్రతి వ్యక్తి బ్యాంకు ఖాతాలో రూ. 15లక్షలు జమ చేస్తానని, అలాగే సంవత్సరంకు పైగా కొనసాగిన ఢిల్లీ రైతాంగ ఉద్యమానికి 750మంది అమరవీరుల సాక్షిగా వ్యవసాయ రంగాన్ని నాశనం చేసి 3నల్ల చట్టాలను విద్యుత్ సంస్కరణ బిల్లును ఉపసంహరించుకుంటున్నామని లిఖితపూర్వకంగా వ్రాసి హామీలు ఇచ్చి వాటిని రద్దు చేయకపోగా తిరిగి వాటిని దొడ్డిదారిన అమలు పరుస్తున్నారని అన్నారు. ఎన్నో త్యాగాలతో సాధించుకున్న 44కార్మిక చట్టాలను 4కోడ్‌లుగా మార్చి వేసినాడని, వీటన్నింటికి వ్యతిరేకంగా అన్ని వర్గాల ప్రజలందరూ ఐక్యమై ఈ నెల 16న జరిగే పారిశ్రామిక బందును గ్రామీణ భారత్ బందులో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకే ఎమ్మెస్ జిల్లా నాయకులు కంచర్ల శ్రీనివాస్‌రెడ్డి, పీవోడబ్ల్యు జిల్లా కార్యదర్శి వై జానకి, మంగమ్మ, అలెం చంద్రయ్య, నాగేశ్వరరావు, ఏదలపెల్లి శ్రీను, శేఖర్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అటవీ జంతువులను వేటాడితే కఠిన చర్యలు తప్పవు: సీఐ

**కారేపల్లి,ఫిబ్రవరి 13, (ప్రభాతవార్త) :** కరెంట్ తీగలతో అటవీ జంతువులను వేటాడితే కఠిన చర్యలతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని కారేపల్లి రూరల్ సీఐ తిరుపతిరెడ్డి, ఎస్సై పుష్పాల రామారావు మంగళవారం పేర్కొన్నారు. కారేపల్లి మండల పరిధిలోని చీమలపాడు, పాటిమీదగుంపు, ఈటియాతండా, మాణిక్యారం తదితర గ్రామాలకు చెందిన గతంలో విద్యుత్ తీగలతో జంతువులను వేటాడి నింధుతులుగా ఉన్న వారు , అటవీ జంతువుల వేటనే వృత్తిగా ఎంచుకున్న వారిని పోలీస్ స్టేషన్‌కి పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... అటవీ జంతువుల కోసం విద్యుత్ తీగలను అమర్చడం వల్ల ఏటా అనేక మంది చనిపోతున్నారని మన కారేపల్లి మండలంలో గత 4నెలల క్రితం భాజమల్లాయిగూడెం పరిసర ప్రాంతాల్లోని సుబాబుల్ తోటలో విద్యుత్ తీగలు అమర్చడం వల్ల ఒక వ్యక్తి మరణించాడని, ఇట్టి కేసులో ముగ్గురు నింధితులు దాదాపు 4నెలలు జైల్లోనే ఉన్న సంఘటనను గుర్తు చేశారు. అనంతరం చట్టాలు చలా కఠినతరంగా ఉన్నాయని, దీనిపై కఠినంగా వ్యవహరించాల్సిన బాధ్యత తమపై ఉందని గుర్తు చేస్తూ ఇలా వ్యవహరించిన వ్యక్తులపైన క్రిమినల్ కేసులతో పాటు ప్రత్యేక చార్జీషీట్‌ను కూడా ఓపెన్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గతంలో ఆయా గ్రామాలలో నింధితులుగా ఉన్న వారు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో విజయవంతం

## ఎంపీడీవో బదిలీ



**కారేపలి, ఫిబ్రవరి 13, (ప్రభాతవార్త) :** గత 2సంవత్సరాలుగా సింగరేణి మండల ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన చంద్రశేఖర్ ప్రజా సమస్యల పరిష్కారంలో విజయవంతమైయ్యారు. ప్రధానంగా రహదారుల ప్రక్కన అవెన్యూ ప్లాంటేషన్ ఏర్పాటుతో పాటు మండలంలో సుమారు 2లక్షలకు పైగా మొక్కలను పరిరక్షించడంతో పాటు ఎంపీడీవో కార్యాలయ మరమ్మత్తులు చేపట్టడంలో సఫలీకృతుడైయ్యాడు. ప్రభుత్వం నూతన గ్రామ పంచాయితీల ఏర్పాటుకు నిదులు మంజూరు చేయడంతో పలు గ్రామ పంచాయితీలో పంచాయితీ కార్యాలయాలు నిర్మాణంలో విశేష కృషి చేశారు. పంచాయితీలకు నర్సరీ స్థలాల ఏర్పాటుతో పాటు పెండింగ్ సమస్యలను పరిష్కరించి ~డంలో తన దైన శైలిలో దిగ్విజ యం గా విధులు నిర్వహించారు. ప్రస్తుతం కారేపల్లి ఎంపీడీవోగా ఎం చంద్రశేఖర్ భద్రాద్రికొత్తగూడెం జిల్లాకు బదిలీ అయ్యారు. 2సంవత్సరాలుగా కారేపల్లి మండలంలో ఎంపీడీవోగా పిన చేస్తూ బదిలీలలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు బదిలీ అయ్యారు. కాగా జయశంకర్ భూపాల్‌పల్లి జిల్లా నుండి జి సురేందర్, కారేపల్లి ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించనున్నారు. బుధ,గురువారం సరేందర్ కారేపల్లి ఎంపీడీవోగా చార్జీ తీసుకుంటారని మండల పరిషత్ కార్యాలయం వారు తెలిపారు.

# 16న గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయండి: వేములకొండ



**కొణిజర్ల, ఫిబ్రవరి13,(ప్రభాతవార్త):** కేంద్రంలో బీజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా పలు కారినమక సంఘాల ఐక్య పిలుపులో భాగంగా ఫిబ్రవరి16న గ్రామీణ బంద్ సమ్మెను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి వేములకొండ రమేష్ పిలుపునిచ్చారు. మండల పరిధిలో చిన్నగోపతి గ్రామంలో మంగళవారం సిపిఐ శాఖ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పది సంవత్సరాలు కేంద్ర బీజెపి ప్రభుత్వం దేశంలో అనుసరిస్తున్న ఆర్థిక మతతత్వ విధానాల ఫలితంగా ప్రజల జీవన ఆదాయం పడిపోయి పేదల సంఖ్య పెరుగుతున్న ఆక్స్‌ఫామ్ నివేదిక ప్రకారం దేశంలో 80కోట్ల మంది దారిద్రరేఖకు దిగువుగా మగ్గిపోతున్నారని, 2024 ఏప్రిల్‌లో రాబోతున్న పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కేంద్ర మోడీ ప్రభుత్వం తిరిగి రాయితీలను ప్రకటిసూనత ప్రజలను మోసం చేసే ప్రయత్నాలు చేస్తుందని ఆయన అన్నారు. రైతాంగం పోరాట ఫలితంగా కేంద్ర ప్రభుత్వం మూడు వ్యవసాయ చట్టాలను ఉపసంహరిస్తూ రైతులకు వ్రాతపూర్వకంగా హామీ ఇచ్చిందని, ఆ హామీని ఇప్పటివరకు కూడా అమలు చేయకపోగా వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు పూనుకున్న ప్రభుత్వాన్ని గద్దె దించుటకు సంయుక్త కిసాన్ మోర్చా కార్మిక సంఘాల ఐక్య కార్యచరణ కమిటీ లెంగాణ రాష్ట్రం 18 డిమాండ్లతో ఫిబ్రవరి16న గ్రామీణ బంద్ సమ్మెను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి వేములకొండ రమేష్, సిపిఐ మండల నాయకులు కంపసాటి వెంకన్న, పాపగంటి సుదర్శన్, గుణగంటి వెంకటలక్ష్మీనారాయణ, మణిగ కోటేశ్వరరావు, తమ్మనబోయిన ముత్తయ్య, గ్రామ రైతులు, కార్మికులు పాల్గొన్నారు.




## నూతన గృహ ప్రవేశానికి హాజరైన టీఆర్ఎస్ నాయకులు



**కారేపలి, ఫిబ్రవరి 13, (ప్రభాతవార్త) :** మండల పరిధిలోని గిద్దవారిగూడెం మాజీ సర్పంచ్ జరుపల భాస్కర్, బూలిల నూతన గృహ ప్రవేశానికి బీఆర్ఎస్ నాయకులు హాజరై మాజీ సర్పంచ్ దంపతులకు మంగళవారం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సత్యనారాయణస్వామి వ్రతంలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ టెంపుల్ చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, కో ఆప్షన్ సభ్యులు ఎండి అనిఫ్, బీఆర్ఎస్ మాజీ మండల ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న, జిల్లా లైవ్ వేదిక కన్వీనర్ బానోత్ బాలునాయక్, మైనార్టీ మండల అధ్యక్షుడు గౌస్‌పాషా, స్థానిక నాయకులు బుజ్జిబాబు, యువ నాయకులు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట స్థాయి పోటీలకు ఎంపికైన కస్తూర్బా విద్యార్థి



**కారేపల్లి,ఫిబ్రవరి 13, (ప్రభాతవార్త) :** ఆన్‌లైన్ వేదికగా నిర్వహించిన జిల్లా స్థాయి ఇన్స్పెక్టర్ పోటీల్లో కారేపల్లి కస్తూరిబాయి బాలికల పాఠశాల విద్యార్థిని రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు మంగళవారం పాఠశాల ప్రిన్సిపల్ ఝాన్సీ సౌజన్య తెలిపారు. ఈ సందర్భంగా 10వ తరగతి విద్యార్థిని ఈసం పూజ రూపొందించిన వాయిస్ వేరింగ్ ఇఫ్ చిల్డ్రన్ ఇన్సిఫైడ్ కార్ అనే ఎగ్జిబిట్‌తో రాష్ట్ర స్థాయి ఇన్స్పెక్టర్‌కు ఎంపికైంది. అనంతరం స్పెషల్ ఆఫీసర్ సౌజన్య మాట్లాడుతూ... కారులో చిన్న పిల్లల్ని మర్చిపోయి కారు పార్కింగ్ చేసి లాక్ చేసి బయటకు వెళ్ళినప్పుడు లోపల ఉన్న పిల్లలు కారు డోర్‌ని కదిలించినప్పుడు ఐఆర్ సెన్సార్ డోర్ కదలికలను సర్క్యూట్ ద్వారా స్పీకర్‌కు అందజేయడంతో శ్వాస అందక చిన్న పిల్లల ఏడుపుల రూపంలో బయటకు పాటలు రూపంలో హెచ్చరిస్తుందని అన్నారు. దీంతో ప్రతి ఒక్కరూ పిల్లలను కాపాడుకోవచ్చని అన్నారు. ఈ ఎగ్జిబిట్‌కి సహకరించిన ఫిజిక్స్ ఉపాధ్యాయురాలు కవిత, విద్యార్థి పూజను మండల విద్యాశాఖాధికారి జయరాజు అభినందించారు.

## సమ్మక్క-సారలక్క ప్రతిష్ఠ ఉత్సవాలకు బియ్యం వితరణ



**కారేపల్లి,ఫిబ్రవరి 13, (ప్రభాతవార్త) :** గేటు రేలకాయలపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న సమ్మక్క-సారలక్క ప్రతిష్ఠ ఉత్సవాలకు వైరా శాసనసభ్యులు మాలోత్ రామదాసు నాయక్ ఆదేశాల మేరకు రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల క్వింటా బియ్యం మంగళవారం వితరణగా ఇవ్వగా కాంగ్రెస్ నేతలు కమిటీ సభ్యులకు అందజేశారు. ప్రతిష్ఠ ఉత్సవాలకు అన్నదాన కార్యక్రమానికి తమ వంతు సహకారాన్ని అందిస్తున్నామని నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బానోత్ తారాచంద్, మాజీ ఎంపీటీసీ గద్దం వెంకటేశ్వర్లు, పోలంపల్లి మాజీ సర్పంచ్ ధారావత్ భద్రునాయక్, ధర్మసోత్ సూర్య, ఏదల్లపల్లి నారాయణ, గణితి రామారావు, కేలోత్ బన్సీలాల్, పూనమ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.




## మంత్రి తుమ్మలను కలిసిన కూచిపూడి



*తల్లాడ, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త*

రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావును తెలుగుదేశం పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు కూచిపూడి వెంకటేశ్వరరావు మంగళవారం హైద్రాబాద్‌లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తల్లాడ మండలంలో రైతుల పొలాలకు రోడ్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన మంత్రి తుమ్మల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తారని హామి ఇచ్చినట్లు కూచిపూడి తెలిపారు.

## తల్లాడ ఎంపిడిఓగా ఎం. చంద్రమౌళి

*తల్లాడ, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త*



తల్లాడ ఎంపిడిఓగా ఎం. చంద్రమౌళి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవలనే ఎంపిడిఓగా బాధ్యతలు స్వీకరించిన చిట్యాల సుభాషిణి 13 రోజుల వ్యవధిలోనే ఎలక్షన్ కమీషన్ ఆదేశాల మేరకు ఎంపిడిఓల బదిలీ అనివార్యం కాగా భద్రాద్రి కొత్తగూడెంలో పనిచేస్తున్న ఎం. చంద్రమౌళి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సిబ్బంది స్వాగతం పలికారు.

## విశ్వశాంతిలో విద్యార్థినుల కూచిపూడి నృత్య ప్రదర్శన



*సత్తుపల్లి,ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:*

స్థానిక విశ్వశాంతి విద్యాలయంలో కూచిపూడిలో శిక్షణ తీసుకున్న పలువురు విద్యార్థినులు నృత్య ప్రదర్శన చేసి పలువురిని ఆకట్టుకున్నారు. మంగళవారం డ్యాన్స్ మాస్టర్ అనూష ఆధ్వర్యంలో గజ్జె పూజ జరిగింది. అనంతరం ఈ కార్యక్రమంలో కళాకారుల వేధిక నిర్వాహకులు రంగపూరి వెంకటేశ్వరరావు, సృజన నిర్వాహకులు రామకృష్ణలు మాట్లాడుతూ కూచిపూడి తెలుగువారి ప్రాచీణ నృత్యమని అన్నారు. శాతవాహనుల కాలంలో ఈ కళకు బాగా ఆధరణ లభించిందన్నారు. మొదట్లో ఈ నృత్యం దేవాలయాల్లో మాత్రమే ప్రదర్శించేవారని, అందుకే ఇది దేవతలకు ఇష్టమైన నాట్యమైందన్నారు. 15వ శతాబ్దంలో సితేంద్ర యోగి స్త్రీలు కూడా ఈ నాట్యం చేయడానికి అనుగుణంగా మార్పులు చేయడం జరిగిందన్నారు. అందుకే ఆయనను ఫాదర్ ఆఫ్ కూచిపూడి అంటారని తెలిపారు. అనంతరం ప్రిన్సిపల్ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇది ఆంధ్ర ప్రదేశ్‌కు చెందిన భారతీయ నృత్యం. కృష్ణాజిల్లా కూచిపూడి గ్రామంలో ఇది ఆవిర్భవించిందని ఆ తరువాత ప్రపంచ దేశాలకు వ్యాప్తి చెందిందని విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు అన్నారు.

## రోడ్డు భద్రతపై కళాజాత ద్వారా అవగాహన



*కల్లూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త*

జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా కల్లూరులో జాతీయ రహదారి వెంబడి సత్తుపల్లి వాహన తనిఖీ అధికారి పుల్లయ్య ఆధ్వర్యంలో మంగళవారం రోడ్డు భద్రతపై కళాజాత ద్వారా ప్రదర్శన నిర్వహించారు. 18 సంవత్సరాల్లోపు పిల్లలు వాహనాలు నడపరాదని, సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని, మూల మలుపుల వద్ద, ఇరుకు వంతెనల వద్ద నిదానం నడపాలని, ఓవర్ టేక్ చేస్తూ వాహనం నడపరాదని, వాహనాలు నడిపేటప్పుడు తొందరపాటు పనికిరాదని, అతి వేగం ప్రమాదకరమని తదితర అంశాలపై కళాజాత బృందం ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఎస్సై షేక్ షాకీర్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు స్టడీ చైర్లు

*కల్లూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త*

కల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు తోపుడు బండి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ. 22 వేలు విలువ చేసే 20 స్టడీ చైర్లను, లాంగ్ ప్యాడ్లను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా తోపుడు బండి ఫౌండేషన్ చైర్మన్ అండ్ మేనేజింగ్ పార్ట్‌నర్ సాధిఖ్ అలీ మాట్లాడుతూ విద్యార్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని, రాబోయే పబ్లిక్ పరీక్షలలో మంచి మార్కులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ పత్తిపాటి నివేదిత, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసేందుకే ప్రతిభా పాటవ పోటీలు

### - ఎంఈఓ ఎన్. దామోదర్ ప్రసాద్



*తల్లాడ, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త*

విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ప్రతిభా పాటవ పోటీలు ఎంతగానో దోహదపడుతాయని ఎంఈఓ ఎన్. దామోదర్ ప్రసాద్ అన్నారు. పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ, జిల్లా కామన్ పరీక్షా విభాగం సౌజన్యంతో జరిగిన పదవ తరగతి టాలెంట్ టెస్ట్ ప్రశ్నాపత్రాలను మంగళవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రత్యేకించి పరీక్షలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. తల్లాడ మండల స్థాయిలో జట్పిహెచ్ఎస్ కుర్నవల్లికి చెందిన ఉమశ్రీ మొదటి స్థానంలో నిలవగా, కొలిపాక కోటేశ్వరి మూడవ స్థానాన్ని సాధించింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పారుపల్లి ప్రసన్న, మురళీకృష్ణ, పులి శ్రీనివాస్, ఈ. కోటేశ్వరరావు, కరుణ, దగ్గుల కమలాకర్‌రెడ్డి, ఉంగరాల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## విటమిన్ ఏ ద్రావణం పంపిణి

*తల్లాడ, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త*



తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మండల వైద్యాధికారి డాక్టర్ రత్న మనోహర్ ఆధ్వర్యంలో సిబ్బంది మంగళవారం తల్లాడ మండలంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలలో, ఆరోగ్య ఉప కేంద్రాలలో ఐదు సంవత్సరాల్లోపు పిల్లలందరికీ విటమిన్ ఏ ద్రావణం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి రత్న మనోహర్ మాట్లాడుతూ ఈ నెల 19వ తేదీ వరకు 9 నెలలు నిండిన పిల్లల నుండి ఐదు సంవత్సరాల్లోపు పిల్లలందరికి విటమిన్ ఏ ద్రావణం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. పిల్లలకు ఈ ద్రావణం తాగించడం వలన రే చీకటి రాకుండా కాపాడుకోవచ్చని, అలాగే వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ భాస్కర్, పెద్ద పుల్లయ్య, మేరమ్మ, భద్రమ్మ, మోహన, సురేష్, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తమ్మినేని పరామర్శించిన సిపిఎం మండల నాయకులు



*తల్లాడ, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త*

ఇటీవల అనారోగ్యానికి గురైన తమ్మినేని వీరభద్రంను ఆయన స్వగృహం అయిన తెల్దారుపల్లిలో మంగళవారం సిపిఎం తల్లాడ మండల నాయకులు పరామర్శించి, ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. పూర్తిగా కోలుకుని తిరిగి ప్రజాక్షేత్రంలో, ప్రజా ఉద్యమాల్లో పాల్గొనాలని కోరారు. తమ్మినేనిని పరామర్శించిన వారిలో సిపిఎం నాయకులు అయినాల రామలింగేశ్వరరావు, శీలం సత్యనారాయణ రెడ్డి, నల్లమోతు మోహన్‌రావు, కళ్యాణపుకృష్ణయ్య, మస్తాన్, చల్లానాగేశ్వరరావు తదితరులున్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి

*పెనుబల్లి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త*



మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు చలమాల విఠల్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం చలమాల సూర్యనారాయణ భవన్‌లో ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజన కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 16న దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న సమ్మెలో అందరూ భాగస్వాములై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. వంట షెడ్లు, వంట పాత్రలు, కాటన్ దుస్తులు, సామాజిక భద్రతతో పాటు ప్రమాద భీమా, పిఎఫ్, ఈఎస్ఐ తదితర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్‌చేశారు. నూతన విద్యా విధానం 2022 చట్టాన్ని రద్దు చేయాలని, వంటకు సరిపోయే సిలిండర్లను, సరుకులు కొనుగోళ్ళకు సబ్సిడి ఋణాలు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటి సభ్యుడు గాయం తిరుపతిరావు, కార్మికులు లక్ష్మీ, ఉమా, ధనలక్ష్మి, రాధా, కృష్ణవేణి, సరస్వతి, కమలమ్మ, నీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ బంద్ సమ్మెలో పాల్గొనండి

*నర్సంపేట ప్రభాతవార్త.*

కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశ వ్యాప్తంగా ఈ నెల 16న జరిగే గ్రామీణ బంద్, పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయాలని ఐఎఫ్‌టియు అనుబంధ సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జోన్ వన్ ఎన్‌సి క్వార్టర్ ఏరియా సెక్షన్‌లో సమ్మె, గ్రామీణ బంద్ వాల్ పోస్టర్లను మంగళవారం ఆవిష్కరించారు. బి.అశోక్ మాట్లాడుతూ 44 లేబర్ చట్టాలను నాలుగు కోడులుగామార్చడాన్ని, రైతు వ్యతిరేక చట్టాలకు వ్యతిరేకంగా ఈ బంద్, సమ్మెలో కార్మికులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎ.రమేష్, సిహెచ్.దుర్గేష్, జి.లింగయ్య, బి.సమ్మయ్య, బి.శంకరమ్మ, సుభద్ర, రాజబాబు, లక్ష్మి తదితరులున్నారు.

# 16న జరిగే భారత్ బంద్‌ను జయప్రదం చేయండి

నేలకొండపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:

కేంద్ర బిజేపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 16వ తేదీన వివిద ప్రజా సంఘాల

ఆధ్వర్యంలో చేపట్టిన దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా జరుగనున్న గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గసభ్యుడు బండి రమేష్ పిలుపు నిచ్చారు. మంగళవారం నేలకొండపల్లి లోని రావెళ్ళభవన్ నందు మండల సిపిఎం పార్టీ జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బండి రమేష్ మాట్లాడుతూ కేంద్ర బిజేపి ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించకపోగా కార్మిక, రైతాంగ వ్యతిరేక చట్టాలను తీసుకు వచ్చి తీవ్ర నష్టం కల్గిస్తోందని ఆయన విమర్శించారు. నిరుద్యోగులకు ఉద్యోగ



అవకాశాలు కల్పించకుండా మోసపూరిత విధానాలతో కాలం వెళ్ళ దీస్తున్నారని ఆయన ఆరోపించారు. పాలేరు పాత కాలువకు సాగునీరు సరఫరా చేసి ఎండి పోత్ను పంటలను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేసారు. సిపిఎం సీనియర్ నాయకుడు అమరజీవి నూతక్కి గంగాధరరావు సేవా సమితి ఆధ్వర్యంలో నేలకొండపల్లి లోని సిపిఎం కార్యాలయం నందు ఈ నెల 18వ తేదీన నిర్వహించనున్న మెగా వైద్య శిభిరంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకుడు గుడవర్తి నాగేశ్వరరావు, నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, మండల సిపిఎం నాయకులు ఏటుకూరి రామారావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, దుగ్గి వెంకటేశ్వర్లు, రచ్చ నర్సింహారావు, బెల్లం లక్ష్మీ, కట్టెకోల వెంకన్న, డేగల వెంకటేశ్వరరావు, దండా సూర్యనారాయణ, శివరాజు, బలుసు ప్రమీల, చింతలపాటి భాస్కర్, కేవి చారీ, పోతనబోయిన పెరుమాళ్ళు, బొడ్డు మధు, మేకల శేషుబాబు, గురజాల వెంకటేశ్వర్లు, బొడ్డు బాబు, మారుతి సూర్యనారాయణ, సామాల మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రోతలను మంత్రముగ్దులను చేసిన రామదాసు కీర్తనలు

నేలకొండపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:

భక్తరామదాసు జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని రెండవ రోజైన మంగళవారం నేలకొండపల్లి లోని భక్తరామదాస ధ్యాన మందిరం నందు బెంగుళూరుకు చెందిన సంగీత విద్వాంసులు డాక్టర్ ఎంవి శ్రీనివాసమూర్తి, విజయవాడకు చెందిన డాక్టర్ ఏ.కోదండ రామయ్య మృదు మధురంగా ఆలపించిన





భక్తరామదాసు కీర్తనలు శ్రోతలను మంత్రముగ్దులను చేసాయి. రామదాసు కీర్తనలు భక్తులను బాగా అలరింప చేసాయి. ఈ సందర్బంగా సంగీత విద్వాంసులను స్దానిక ఆర్యవైశ్య ప్రముఖులు గెల్లా జగన్‌మోహన్‌రావు, చందోలు వెంకటేశ్వర్లు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం, భద్రాచలంకు చెందిన కురిచేటి రజని భక్తబృందం సుందరకాండను అత్యంత భక్తిశ్రద్దలతో ఆలపించారు. ఈ కార్యక్రమంలో భక్తరామదాస విధ్వత్ కళాపీఠం అధ్యక్షుడు సాధు రాధాకృష్ణమూర్తి, సభ్యులు పెండ్యాల గోపాలకృష్ణమూర్తి, మన్నె కోటేశ్వరరావు, నంచర్ల దేవిప్రసాదు, ఒరుగంటి నారాయణరావు,



పురాణం దివాకరశర్మ, వాసం లక్ష్మయ్య, భక్తరామదాస ధ్యాన మందిరం అర్చకులు సౌమిత్రిరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కామేపల్లి ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన జి.రవీందర్

కామేపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:

కామేపల్లి మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిగా జి.రవీందర్ మంగళవారం బాధ్యతలను స్వీకరించారు.ఇక్కడ సుమారు 10నెలల పాటు బాధ్యతాయుతంగా సమర్దవంతంగా విధులు నిర్వహించి వృత్తికే వన్నె తెచ్చిన ఎంపీడీవో కుడుముల విజయభాస్కర్‌రెడ్డి పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సాధారణ బదిలీలో భాగంగా భద్రాద్రికొత్తగూడెం జిల్లా పాల్వంచకు బదిలీ కావడంతో ఆయన స్దానంలో మహబూబాబాద్‌కు చెందిన ఎంపీడీవో రవీందర్‌ను ప్రభుత్వం నియమించడంతో ఆయన స్ధానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బాధ్యతలను చేపట్టారు.బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో రవీందర్‌కు పంచాయితీ కార్యదర్శులు,ఏపీవో అద్దంకి శ్రీరాణి, ఈసీ డి.వెంకటేశ్వర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్



అసిస్టెంట్లు, మండల పరిషత్ సిబ్బంది పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.శాలువా కప్పి సత్కరించారు.అనంతరం నూతన ఎంపీడీవో రవీందర్ మాట్లాడుతూ....మండల సమగ్ర అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి,మెరుగైన మాలిక సదుపాయాల కల్పనకు శక్తివంచన లేకుండా కృషి చేయడం జరుగుతుందన్నారు.తమ కృషికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.అందరి సహకారం కృషి వల్లనే లక్ష్యం సిద్దిస్తుందని స్పష్టం చేశారు.

## బదిలీ అయిన విజయభాస్కర్‌రెడ్డికి ఘనంగా వీడ్కోలు

కామేపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త ః

కామేపల్లి మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిగా పనిచేసి బదిలీపై భద్రాద్రికొత్తగూడెం జిల్లా పాల్వంచకు వెలుతున్న కుడుముల విజ

యభాస్కర్‌రెడ్డికి పంచాయితీ కార్యదర్శులు, మండల పరిషత్, ఈజీఎస్ సిబ్బంది మంగళవారం ఘనంగా వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా విజయభాస్కర్‌రెడ్డికి శాలువా కప్పి

పూలమాలలతో సత్కరించారు.ఎంపీడీవో 10నెలల పాటు బాధ్యతయుతంగా సమర్దవంతగా విధులు నిర్వహించి వృత్తికే వన్నె తెచ్చారని కొనియాడారు.వారి సేవలు మరువలేనివన్నారు.అందరి సహాయ సహకారాలతో మండల అభివృద్ధికి కృషి చేయడం జరిగిందని విజయభాస్కర్‌రెడ్డి స్పష్టం చేశారు. సహకరించాలని ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. పంచాయితీ కార్యదర్శులు, ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, మండల పరిషత్ అధికారులు, సిబ్బంది,ఈ పంచాయితీ ఆపరేటర్లు ఘనంగా సత్కరించి పూల వర్షం కురిపించి సేవలను ప్రశంసించారు.ఈ వీడ్కోలు కార్యక్రమంలో నూతన ఎంపీడీవో జి.రవీందర్, ఏపీవో ఏ.శ్రీరాణి, ఈసీ డి.వెంకటేశ్వర్లు,మండల పరిషత్ ఇన్‌చార్జీ పర్యవేక్షకులుమైలవరపు సాంబశివరావు, సిహెచ్ రాజు, ఐల వెంకట సత్యనారాయణ చారి, పంచాయితీ కార్యదర్శులు జి.నెహ్రూ, బి.రవికుమార్, పెంద్ర అనిల్ కుమార్, కోటేశ్వరరావు, రమేష్, చరణ్, అనిల్, సురేష్, రాజ్‌కుమార్, భాస్కర్, రవి, హట్కర్ పార్వతి, అనురాధ, డి.రమేష్, భార్గవి, టీఏలు భాస్కర్, బావ్‌సింగ్, సుప్రియ, ఎఫ్ఏలు మాన్సింగ్, వెంకటనర్సయ్య, రమేష్, పర్షియా, కమల,ఈ పంచాయితీ ఆపరేటర్లు ఎస్.వీరభద్రం, నీరుడు నరేష్,షాహీనా,ప్రముఖ సామాజిక వేత్త,జాతీయ అవార్డు గ్రహీత చిలుముల రమేష్ పాల్గొన్నారు.




## నల్గొండకు బయలు దేరిన బిఆర్ఎస్ శ్రేణులు



నేలకొండపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:

తెలంగాణ నదీ జలాల పైన కేంద్ర ప్రభుత్వ పెత్తనానికి దాసోహమన్న రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా నెల 13వ తేదీన బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నల్గొండలో జరుగనున్న బహిరంగసభకు మంగళవారం నేలకొండపల్లి నుంచి బస్సులలో పెద్ద సంఖ్యలో బయలు దేరిన బిఆర్ఎస్ శ్రేణుల యాత్రకు నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య జండా ఊపి ప్రారంభించారు. జైజై బిఆర్ఎస్, కేసిఆర్ నాయకత్వం వర్దిల్లాలి, కందాళ ఉపేందరరెడ్డి నాయకత్వం వర్దిల్లాలి అంటూ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నినాధాలు చేసారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, సిడిసి చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ ఎండి వాజిద్, బిఆర్ఎస్ నాయకులు యాతాకుల భాస్కర్, మరికంటి రేణుబాబు, గొలుసు రవి, మేళ్ళచెరువు నాగేశ్వరరావు, కొండా కనకప్రసాదు, ఎస్‌కే.హుస్సేన్, కమదనపు ప్రవీణ్, చెరువు నర్సింహారావు, బచ్చలకూరి శ్రీనివాసరావు, పెద్దపాక వెంకటేశ్వరరావు, కుండా శ్రీనివాసరావు, వెంకటనారాయణ, మరికంటి పద్మారావు, కుక్కల సామేలు, ఆదాం తదితరులు పాల్గొన్నారు.

## ఆటోలు ఢీ: 9నెలల గర్భిణీ మహిళకు గాయాలు

కామేపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:



రెండు ఆటోలు ఢీకొనడంతో 9నెలల గర్బిణీ మహిళ గాయపడిన సంఘటన కామేపల్లి మండలం మర్రిగూడెం స్టేజీ వద్ద మంగళవారం చోటు చేసుకుంది. అందుకు సంబంధించిన వివరాలు స్ధానికుల కధనం మేరకు ఇలా ఉన్నాయి.సింగరేణి మండలం కొత్తతండాకు చెందిన 9నెలల గర్బిణీ మహిళ అజ్మీర లలిత (20) ఆటోలో ప్రయాణిస్తుండగా మరో ఆటో దానిని ఢీకొనడంతో గాయపడ్డారు.దీంతో కామేపల్లి 108 సిబ్బంది ఈఎంటీ బి.లింగమూర్తి, పైలెట్ రాయల రామారావు ఆమెకు ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ఆసుపత్రికి తరలించారు.

## సేవాలాల్ మహారాజ్ జయంతి రోజును సెలవు దినంగా ప్రభుత్వం ప్రకటించాలి

కామేపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:

సేవాలాల్ జయంతి సందర్భంగా ఈ నెల 15న సెలవు దినంగా ప్రకటించాలని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర కన్వీనర్ భూక్యా శ్రీను నా

యక్ మంగళవారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని కోరారు.అందుకు సంబంధించిన నిధులను కూడా విడుదల చేయాలన్నారు.సేవాలాల్ మహారాజ్ ఆలయాలను కూడా ప్రభుత్వం నిర్మించాలని అన్నారు.

సేవాలాల్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి...

కామేపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త ః సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఆ రోజును సెలవు దినంగా ప్రకటించాలని తెలంగాణ స్టేట్ ట్రైబల్ టీచర్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ వీరునాయక్ మంగళవారం డిమాండ్ చేశారు.బంజరా జాతిని సన్మార్గంలో నడిపించిన మహామేధావి, బంజారా ప్రజలను నాగరికతకు పరిచయం చేసి సమాజంలో ఒక మంచి జీవితాన్ని వారికి చూపిస్తూ కొత్త జీవితాన్ని ఇచ్చిన సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రతి వాడలో ప్రతి గ్రామంలో ప్రజలు నిర్వహించుకుంటారని తెలిపారు.ప్రభుత్వం బడ్జెట్ కేటాయిస్తూ అన్ని మండల కేంద్రాల్లో అధికారికంగా సేవాలాల్ మహారాజ్ జయంతి నిర్వహించాలని ఆయన కోరారు.

# రూ.27 కోట్ల విలువ గల 11 టన్నుల నిషేదిత గంజాయి దహనం

**- పరిశీలించిన ఎస్పీ రోహిత్‌రాజు**







**కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 13 - ప్రభాతవార్త:**
డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో 11,061 కేజీలు (11 టన్నుల) నిషేదిత గంజాయిని దహనం చేశారు. తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధికంగా ఒకే రోజు దశల వారీగా నిషేదిత గంజాయిని దహనం చేసిన ఘనతను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దక్కించుకుంది. రూ.27 కోట్ల విలువ చేసే నిషేదిత గంజాయిని దహనం చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు వెల్లడించారు. జిల్లాలోని 17 పోలీస్ స్టేషన్లలో 142 కేసుల్లో వివిధ సందర్భాల్లో నిందితుల వద్ద నుంచి సీజ్ చేసిన ఈ గంజాయిని హేమచంద్రాపురం గ్రామం శివార్లలో నిర్మానుష అటవీ ప్రాంతంలో డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో దహనం చేయడం జరిగిందని అన్నారు. జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ చైర్మన్, ఎస్పీ రోహిత్‌రాజు, సభ్యులైన ఓఎస్డీ సాయి మనోహర్, భద్రాచలం ఏఎస్పీ పంకజ్ పరితోషన, పాల్వంచ డీఎస్పీ వెంకటేష్, మణుగూరు డీఎస్పీ రాఘవేంద్రరావుల ఆధ్వర్యంలో కోర్టువారి ఉత్తర్వుల మేరకు ఈ నిషేదిత గంజాయిని మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు దహనం చేశారు. పోలీస్ స్టేషన్ల వారీగా గంజాయిని విభజించి హెడ్ క్వార్టర్స్‌లో తూకం వేసి పరిశీలించారు. అనంతరం దహనం కోసం సిద్దం చేసిన మొత్తం గంజాయిని సమీపంలోని అటవీ ప్రాంతంలో తగలబెట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు డీసీఆర్‌బీ డీఎస్పీ మల్లయ్య స్వామి, సీఐ వెంకటేశ్వర్లు, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# జేఈఈ మెయిన్ తొలి విడత ఫలితాల్లో న్యూవిజన్ విజయకేతనం







**280/300ల మార్కులతో తిరుగులేని విజయం**

**99,98 పర్సంటైల్ రిజల్ట్**

**న్యూవిజన్ విద్యాసంస్థల చైర్మన్ సిహెచ్‌జికె ప్రసాద్**

**ఖమ్మం విద్యావిభాగం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :**
సోమవారం విడుదలైన జెఈఈ మెయిన్ తొలి విడత పరీక్ష 2024 ఫలితాల్లో నగరంలోని న్యూవిజన్ జూనియర్ కళాశాల విద్యార్ధి వర్షిత కొప్పులకు 99, 9833112 పర్సంటెజ్స్‌తో తిరుగులేని విజయాన్ని చేకూర్చి న్యూవిజన్‌కు జయకేతనం ఎగురవేసిందని న్యూవిజన్ విద్యాసంస్థల చైర్మన్ సిహెచ్ జికె ప్రసాథ్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ మినహా ఏ ఇతర జిల్లాల విద్యార్ధులు సాధించిన ఘన విజయం ఖమ్మం జిల్లా నుండి 99పర్సంటేజ్‌లో 20మంది విద్యార్ధులు మాథ్స్, ఫిజిక్స్ సబ్జెక్టులలో 100/100 పర్సంటేజ్‌లును న్యూవిజన్ జూనియర్ కళాశాల సాధించిందని తెలిపారు. అనంతరం జాతీయ స్థాయిలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన జేఈఈ ప్రధాన పరీక్ష ఫలితాలలోమహస్వీ గనిపిశెట్టికి 99,9619867, ప్రభంజన్ జాదవ్‌కు 99, 8711257, ఋషిధర్‌రెడ్డికి 99, 8182525, డి మురళికృష్ణకు 99. 8081085, శ్రీరామ్ గాదెకు 99,8081085 పాటు ఈ కళాశాలకు చెందిన పలువురు విద్యార్దిని విద్యార్ధులకు తిరుగులేని పర్సంటేజ్‌లో రిజల్ట్ సాధించటం విశేషం. రాబోయే ఏప్రిల్, మే నెలల్లో జరగబోయే జేఈఈ మెయిన్, జేఈఈ అడ్వాన్స్, నీట్ పరీక్షలలో కూడా తమ కళాశాల విద్యార్ధులు జాతీయ స్దాయిలో ఉత్తమ ర్యాంకులు సాధిస్తారన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉత్తమ పర్సంటేజ్ సాధించిన విద్యార్ధులను న్యూవిజన్ విద్యాసంస్థల చైర్మన్ సిహెచ్ జేకె ప్రసాద్, అకాడమిక్ డైరెక్టర్ సిహెచ్ కార్తీక్, డైరెక్టర్ సిహెచ్ గోపిచంద్, కళాశాల ప్రిన్సిపల్ బ్రహ్మచారి, శ్రీనివాసరావు, రమేష్, అధ్యాపక బృందం పాల్గొని అభినందించారు.

## జిల్లాలో 13మంది సబ్‌ఇన్‌స్పెక్టర్ల బదిలీ

**క్రైమ్ ఖమ్మం ప్రభాతవార్త, ఫిబ్రవరి 13:**
సాధారణ బదిలీల్లో భాగంగా జిల్లాలో 13మంది సబ్‌ఇన్‌స్పెక్టర్ల ను బదిలి చేస్తూ మంగళవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ మేరకు ఐజిపి బదిలీ చేసిన వారి వివరాలను ప్రకటించారు. రఘునాథపాలెం యస్ఐ గా పోగుల శ్రీనివాస్ పదవీబాధ్యతలు స్వీకరించారు. బోనకల్ యస్ఐగా కె. మధుబాబు, మధిర యస్ఐగా యన్. సంధ్య, మధిర రూరల్ యస్ఐగా బి. లక్ష్మీభార్గవి, ఎర్రుపాలెం యస్ఐగా పి.వెంకటేష్ నియమితులయ్యారు. చింతకాని యస్ఐగా యస్‌కె. నాగుల్‌మీరా, వైరా యస్ఐగా ఎ.వంశీకృష్ణ భాగ్యరాజు, కారేపల్లి యస్ఐగా ఎన్. రాజారాం ను నియమించారు. మధిర రూరల్, మధిర టౌన్, బోనకల్, చింతకాని, వైరా స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న రఫీ, సాయికుమార్, సురేష్, రాజేందర్, రాజేష్, మేడా ప్రసాద్‌లను ఖమ్మం పోలీస్ కమీషనరేట్ వేకెన్సీ రిజర్వులో ఉంచుతూ ఉత్తర్వులు వెలువడ్డాయి.

## డిసిసిబి చైర్మన్ కూరాకులకు కోర్టులో చుక్కెదురు..!

**-అవిశ్వాసం సరైనదేనని కోర్టు తీర్పు**

**-కొత్త అధ్యక్షుడి ఎన్నికకు మార్గం సుగుమం**

**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:**



ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ కూరాకుల నాగభూషణంపై పెట్టిన అవిశ్వాసం సరైనదేనని కోర్టు తన తీర్పులో వెలువరించింది. ఇటీవల ఆయన వెంకటాయ పాలెం పిఏసిఎస్ అధ్యక్షునిగా అక్కడ నిబంధనల ప్రకారం సమయానికి సమావేశాలు జరపలేదని సభ్యులకు సభ్యులు పీఎసిఎస్ అధ్యక్షునిపై అవిశ్వాసం పెట్టారు. అవిశ్వాసం పెట్టి ఆయనను ఆ పదవి నుంచి తొలగించగా, ఆయన కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్న విషయం తెలిసిందే. కాగా న్యాయస్థానం దీనిపై విచారణ జరిపి మంగళవారం తీర్పు చెప్పింది. తీర్పుకు సంబంధించిన ప్రతి బ్యాంకు అధికారులకు అందనప్పటికీ, కోర్టు తీర్పు నాగభూషణంకు వ్యతిరేకంగా, అవిశ్వాసానికి అనుకూలంగా వచ్చినట్లు నాగభూషణం ప్రభాతవార్త ప్రశ్నించగా తెలిపారు. దీంతో నాగభూషణం బ్యాంకు ఇచ్చిన కారును తిరిగి బ్యాంకుకు ఇచ్చారు. అదేవిధంగా గన్మెన్లను, చైర్మన్ హోదాలో తనకు కేటాయించిన వర్కర్లను కూడా తిరిగి పంపించినట్లు పేర్కొన్నారు. కోర్టు తీర్పు రావడంతో తిరిగి డిసిసిబి కొత్త అధ్యక్షుని ఎన్నుకునే ప్రక్రియ త్వరలో ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది. మొన్నటి వరకు డిసిసిబి చైర్మన్ పదవి కోసం ప్రయత్నాలు చేస్తున్న నేతల్లో కోర్టు తీర్పుతో ఉత్సాహం నెలకొంది.

## ఈ నెల 16న జరిగే సమ్మెను జయప్రదం చేయండి

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:**



మార్బుల్ అండ్ టైల్స్ వర్కర్స్ యూనియన్ భద్రాచలం పట్టణ జనరల్ బాడీ సమావేశం లంక శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సిఐటియు పట్టణ కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి, నాయకుడు వైవి రామారావు మాట్లాడుతూ.. ఈనెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మె కేంద్రంలో బీజేపీ నరేంద్ర మోడీ అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకంగా జరుగుతుందని భద్రాచలం పట్టణంలో కార్మిక సంఘాలు రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు పాల్గొంటారని, పెద్ద ఎత్తున ర్యాలీ ప్రదర్శన ఉంటుందని, ఈ ర్యాలీఓ మార్బుల్ అండ్ టైల్స్ వర్కర్స్ యూనియన్‌తో పాటు వారి అనుబంధ సంఘ కార్మికులు కూడా పెద్ద ఎత్తున పాల్గొనే విధంగా కార్యచరణ రూపొందించాలని పిలుపునిచ్చారు. అనంతరం కార్మిక అడ్డాలలో కార్మికుల నుండి సంతకాల సేకరణ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి సురేష్, రాజు, చంటి, రామకృష్ణ, చిన్న తదితరులు పాల్గొన్నారు.